# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 197 | ఆదివారం 13-07-2025 | పేజీలు : 12 | వెల-3




## 15, 16 తేదీల్లో సీఎం ఢిల్లీ పర్యటన

**అమిత్‌షాతో సహా పలువురు కేంద్రమంత్రులతో భేటీ**

**బనకచర్లపై జలశక్తి మంత్రితో సమావేశం**

## సూళ్లూరుపేటలో భారీగా గంజాయి పట్టివేత





# రాష్ట్రానికి మరో 39,602 కోట్ల పెట్టుబడులు

### 31,399 మందికి ఉద్యోగాలు.. తిరుపతిలో ఒకటి, విశాఖలో 2 స్టార్ హోటళ్లు

### రూ.12,682 కోట్లతో రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు.. ఎస్ఐపీసీ భేటీలో ఓకే

రాష్ట్రానికి మరో రూ.39,602 కోట్ల పెట్టుబడులు తెచ్చి.. 31,399 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రణాళికకు రాష్ట్రస్థాయి పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ (ఎస్ఐపీసీ) ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఒకటి, విశాఖలో రెండు స్టార్ హోటళ్లతోపాటు, రూ.12,682 కోట్ల పెట్టుబడులతో 5,720 మందికి ఉద్యోగాలు కల్పించే రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన శనివారం జరిగిన ఎస్ఐపీసీ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి యువరాజ్, న్యూ అండ్ రెన్యువల్ ఎనర్జీ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ ఎండీ కమలాకరబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలివి.. విశాఖపట్నంలో ఐటీసీ హోటల్స్ లిమిటెడ్ రూ.328 కోట్లతో 5 స్టార్ హోటల్‌ను నిర్మిస్తుంది. దీనిలో 1100 మందికి ఉపాధి లభిస్తుంది. విశాఖలో లాన్‌సమ్ లీజర్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రూ.88 కోట్లతో 5 స్టార్ హోటల్‌ను నిర్మిస్తుంది.

**పేర్ని ఉన్మాద వ్యాఖ్యలపై ఫైర్.. వైసీపీ సమావేశం ముట్టడి పేర్ని నాని వస్తే నిలదీయాలని నిర్ణయించిన టీడీపీ కార్యకర్తలు**

**మచిలీపట్నంలో నాని గృహ నిర్బంధం.. ఉద్రిక్తత నేపథ్యంలో కొడాలి డుమ్మా**

**కృష్ణా జడ్పీ చైర్‌పర్సన్ హారిక కారుపై దేశం శ్రేణుల దాడి.. పగిలిన అద్దాలు**




"ఎన్నిసార్లు రప్పా రప్పా అంటార్రా.. అధికారం రాగానే.. చీకట్లో కన్ను కొడితే నరికెయ్యాలి" అంటూ.. వైసీపీ కార్యకర్తలను రెచ్చగొడుతూ ఉన్మాద వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై ఉమ్మడి కృష్ణా? జిల్లా టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. శనివారం గుడివాడ 'కే' కన్వెన్షన్‌లో వైసీపీ నిర్వహించ తలపెట్టిన 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' సమావేశానికి పేర్ని నానీ వస్తున్నట్టు తెలుసుకుని.. అడ్డుకునేందుకు టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అప్రమత్తమైన పోలీసులు టీడీపీ కార్యకర్తలను అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు అదనపు బలగాలను రంగంలోకి దింపారు. మరోవైపు, మచిలీపట్నం నుంచి పేర్ని నాని గుడివాడకు రాకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. తీవ్ర ఉద్రిక్తత నేపథ్యంలో కొడాలి నాని డుమ్మా కొట్టారు. పేర్ని నాని బయలుదేరే ప్రయత్నం చేసినా. పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మరోవైపు మచిలీపట్నం, అవనిగడ్డ పోలీసు స్టేషన్లలో పేర్నిపై కేసులు నమోదయ్యాయి.

## పవన్ పై మరోసారి ప్రకాశ్ రాజ్ విమర్శలు

**హిందీ భాష పెద్దమ్మ అన్న పవన్ కల్యాణ్**

**హిందీ నేర్చుకోవడం అంటే ఉనికిని కోల్పోయినట్టు కాదని వ్యాఖ్య**

**ఈ రేంజ్ కి అమ్ముకోవడమా అంటూ పవన్ పై విమర్శలు**



## రాజకీయ న్యాయానికి భరోసా!

**సవరణలతోనే సామాజిక, ఆర్థిక న్యాయం సాధ్యం**

**అంబేద్కర్ మాటల్లోంచే ఆర్టికల్ 32కు ఊపిరి**

**ఇప్పుడు రాజ్యాంగానికి రక్షణ కవచం అదే**

**రాజ్యాంగ రచనే ఒక రక్తపాత రహిత విప్లవం**

**భావితరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు**

**భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్**



ప్రజాస్వామ్య ప్రక్రియలో దేశంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి కూడా న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పిలుపునిచ్చారు. దీన్నే ఆయన రాజకీయ న్యాయం(పొలిటికల్ జస్టిస)గా అభివరి?ంచారు. ఆర్థిక, సామాజిక న్యాయాలతో పాటుగా 'రాజకీయ న్యాయం' జరిగేట్లు చూడాలన్న లక్ష్యానికి అందరూ

## సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

**లిక్కర్ స్కామ్ కేసులో నేడు విచారణకు హాజరుకావాల్సిన విజయసాయి**

**ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయంటూ సిట్‌కు సమాచారం పంపిన వైనం**

**విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానన్న విజయసాయి**



ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు విజయసాయి హాజరుకావాల్సి ఉంది. అయితే, ఈరోజు విచారణకు తాను హాజరుకాలేనని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం అందించారు. తనకు ముందుగా నిర?యించుకున్న కార్యక్రమాలు ఉన్నందువల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని..

# గుడివాడలో హైటెన్షన్

### పోలీసుల మాట బేఖాతరు

'బాబు ష్యూరిటీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కృషా? జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక కారును టీడీపీ శ్రేణులు అడ్డగించారు. పోలీసులు కూడా ఆమెను వెనక్కి వెళ్లిపోవాలని సూచించారు. అయినా, ఆమె లెక్కచేయకపోవడంతో ఈలోగా టీడీపీ శ్రేణు లు హారిక కారు అద్దాలు ధ్వంసం చేశారు. గతం గుర్తు చేస్తూ..: 'కుప్పంలో చంద్రబాబు గెలిస్తే రాజకీయాలు వదిలేసి ఆయన బూట్లు పాలిష్ చేస్తూ ఆయన దగ్గరే పడుంటా.' అంటూ గత ఎన్నికల ముందు కొడాలి నానీ చేసిన వ్యాఖ్యలను టీడీపీ కార్యకర్తలు గుర్తు చేశారు. 'ఓటమి తర్వాత ఈ సవాల్‌ను మరిచిపోయారు' అంటూ గుడివాడలో భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. నాని ఎక్కడ దాక్కున్నా బయటకు రావాలని శ్రేణులు నినాదాలు చేశారు. గుడివాడలో పరిస్థితి ఉద్రిక్తతంగా ఉందని.. వెనక్కి వెళ్లిపోవాలని నచ్చజెప్పిన పోలీసులపై వైసీపీ నాయకురాలు, కృషా? జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఆమె భర్త ఉప్పాల రాములు రెచ్చిపోయారు. నాగవరప్పాడు వంతెన వద్ద వారి కారును నిలిపివేయడంతో "మా కారునే ఆపుతారా.. కొడకల్లారా?" అంటూ ఉప్పాల రాము వేలు పెట్టి చూపిస్తూ పోలీసులను హెచ్చరించారు. 'పోలీసు లం... కొడకడా ఏం పీకుతున్నావ్ రా!?' అంటూ హారిక సైతం ఓ పోలీసుపై విరుచుకుపడ్డారు. పోలీసులు సంయమనంతో వ్యవహరించారు. హారిక అసభ్య పదజాలంతో టీడీపీ శ్రేణులను సైతం రెచ్చగొట్టారు. అనంతరం.. గుడివాడ వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు చేరుకుని టీడీపీ నాయకులు తనపై దాడిచేశారని ఫిర్యాదు చేశారు. తమ తప్పేమీ లేదన్నట్టు హారిక మొసలి కన్నీరు కార్చారు.

# రాజకీయ న్యాయానికి భరోసా!

కట్టుబడి ఉండేందుకు ప్రయత్నించాలని కోరారు. భవిష్యత్తు అవసరాల రీత్యా రాజ్యాంగాన్ని సవరించడాన్ని అంబేద్కర్ స్వాగతించారని, మనం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ పాత్ర" అంశంపై జరిగిన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి పాల్గొని, ప్రసంగించారు. ఈ అంశం తన మనసుకు నచ్చినదని, దీనిపై ఇప్పటికే దేశదేశాల్లో మాట్లాడానని చెప్పారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర వెలకట్టలేనిదని, ప్రపంచవ్యాప్తంగా ఆయన గొప్పదనాన్ని గుర్తించారని అన్నారు. అంబేద్కర్‌కు 1953లో డీలిట్ ఇచ్చిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రసంగించే అవకాశం రావడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. రాజ్యాంగ రచన సమయంలో అంబేద్కర్ ఆలోచనా సరళిని విశ్లేషిస్తూ, అతి సమైక్య, అతి కేంద్రీక ృత రాజ్యాంగాన్ని అంబేద్కర్ వ్యతిరేకించారని జస్టిస్ గవాయ్ అన్నారు. మొదటి రాజ్యాంగ సభ సమావేశంలో రాజ్యాంగ లక్ష్యాలు, తీర్మానాలు ఎలా ఉండాలనే అంశమై అంబేద్కర్ మాట్లాడినపుడు అందరూ ముగ్ధులయ్యారని తెలిపారు. అందరూ హక్కుల గురించే మాట్లాడుతున్నారని, వాటిని చేర్చాక ఎలా కాపాడుకోవాలో ఎవరూ మాట్లాడరేంటని ప్రశ్నించారని తెలిపారు. ఆయన మాటల్లోంచే రైట్ టు కాన్‌స్టిట్యూషనల్ రెమెడీస(ఆర్టికల్ 32) వచ్చిందని చెప్పారు. ఈ ఆర్టికల్ రాజ్యాంగానికి ఆత్మలా, రక్షణ కవచంలా పని చేస్తోందని అన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించే వెసులుబాటు కలిగిందని చెప్పారు. రాజ్యాంగ రచన ఒక రక్తపాత రహిత విప్లవమని కొనియాడారు.

**భవిష్యత్తు తరాల్ని ద ృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ రచన**

కాలానుగుణంగా సవాళ్లను అధిగమించడానికి రాజ్యాంగ సవరణలు చేయడం ద్వారా ఆర్థిక, సామాజిక న్యాయాన్ని సాధించవచ్చని జస్టిస్ గవాయ్ అన్నారు. రాజకీయ మార్గంలో సోషలిస్ట్ సిద్ధాంతంతో రాజ్యాంగ నిర్మాణం జరిగినప్పటికీ నాటి తీర్మానాలలో సామాజిక, ఆర్థిక సమానత్వానికి సంబంధించిన అంశాలు తక్కువగానే ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగ సభకు అంబేద్కర్ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం దేశ విభజన తర్వాత తూర్పు పాకిస్థాన్‌లో ఉందని తెలిపారు. ఆయన రాజ్యాంగ సభలో అడుగు పెట్టే నాటికి రాజ్యాంగ రచన కమిటీలో సభ్యునిగా ఉంటాననే సంగతి కూడా తెలియదన్నారు. రెండు సంవత్సరాల కష్టం తర్వాత రచనా సంఘం సవివరంగా రాజ్యాంగ ప్రతిని సభకు సమర్పించిందని చెప్పారు. ఆనాడుఅంబేద్కర్ తన ప్రసంగంలో రాజ్యాంగం అంటే ఏమిటి? దేనికి ప్రతిరూపంగా నిలుస్తుంది? వంటి ప్రశ్నలకు వివరణలు ఇచ్చారని జస్టిస్ గవాయ్ గుర్తు చేసుకున్నారు. "అమెరికాలో లాగా సమాఖ్య వ్యవస్థ ఉంటుంది కానీ, అక్కడిలాగా ద్వంద్వ పౌరసత్వం ఉండదు. అక్కడలా కేంద్రానికి, రాష్ట్రానికి వేర్వేరు రాజ్యాంగాలు ఉండవు. మనది ఒకటే మిషన్... ఒకటే రాజ్యాంగం. దేశం ఐక్యంగా ఉండటానికి అది అవసరమని అంబేద్కర్ గట్టిగా నమ్మారు. వాదించారు. భారత రాజ్యాంగాన్ని ఒకవైపు నుంచి చూస్తే మరీ కఠినంగా ఉందని, మరోవైపు నుంచి చూస్తే మరీ ఉదారంగా ఉందని విమర్శలు వచ్చాయి. వాటికి అంబేద్కర్ సమాధానమిస్తూ, తాము రాజ్యాంగాన్ని భావి తరాలను ద ృష్టిలో ఉంచుకొని రచించామని చెప్పారు" అని జస్టిస్ గవాయ్ తెలిపారు. మన రాజ్యాంగం మరీ సమాఖ్య రూపంలో ఉందని కొందరు, కేంద్రీక ృతంగా ఉందని కొందరు విమర్శించగా, శాంతి, యుద్ధ సమయాల్లో దేశాన్ని ఏకతాటిపై నడిపించడానికి వీలుగా అలా రూపొందించామని అంబేద్కర్ చెప్పారన్నారు. 75 సంవత్సరాల పయనంలో భారత్ బయట నుంచి, దేశీయంగా అనేక సవాళ్లను ఎదుర్కొందని, భారతీయులంతా ఏకతాటిపై ఉన్నారని చాటి చెప్పిందని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. దేశాన్ని ఐక్యంగా ఉంచడంతో రాజ్యాంగం పాత్ర వెలకట్టలేనిదన్నారు.

# ఉపాధి కోసం వెళ్లారు... ఉగ్ర మూకల బారిన పడ్డారు

### ఇన్‌స్టా ఉద్యోగ ప్రకటనతో మోసపోయిన ఇంజనీరింగ్ నిరుద్యోగులు
### థాయ్‌ల్యాండ్ వచ్చిన వారిని మయన్మార్‌కు తరలింపు
### డ్రగ్స్ తీసుకోవాలంటూ చిత్రహింసలు
### రక్షించాలని తల్లిదండ్రులకు ఫోన్
### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంత్రి లోకేశ్‌ను కలిసిన తల్లిదండ్రులు

మెరుగైన ఉపాధి అవకాశాల కోసం విదేశాలకు వెళ్లిన యువత ఉగ్ర, డ్రగ్స్ ముఠాల చేతుల్లో చిక్కుకోవడంతో స్థానికంగా వారి తల్లిదండ్రులు విలవిలలాడుతున్నారు. తమ పిల్లలను రక్షించి, సురక్షితంగా స్వస్థలాలకు రప్పించాలంటూ కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మే నెలలో ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఉద్యోగ ప్రకటన వచ్చింది. ఆకర్షణీయమైన ప్యాకేజీ కావడంతో విశాఖపట్నం నుంచి ముగ్గురు, విజయనగరం నుంచి ఇద్దరు, కడప జిల్లా నుంచి నలుగురు, హైదరాబాద్ నుంచి ముగ్గురు... మొత్తం 12 మంది దరఖాస్తు చేసుకున్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన థాయ్‌ల్యాండ్ ప్రతినిధులతో వారు మాట్లాడారు. ఇంజనీరింగ్ చేసి, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న నిరుద్యోగ యువత... ప్రకటనదారులు చెప్పిన తీయని, ఆకర్షణీయమైన కబుర్లను నమ్మారు. వారు సూచించినట్లుగా వారివారి ప్రాంతాల నుంచి బయలుదేరి మే 9న థాయ్‌ల్యాండ్‌కు చేరుకున్నారు. థాయ్‌ల్యాండ్‌లో మొదటి రోజు చక్కగా చూసుకున్న ప్రకటనదారులు... ఆ మరుసటి రోజునే ఉద్యోగం కోసం వచ్చిన వారికి ముసుగులు వేసి మయన్మార్ తరలించారు. వారి కుటుంబ సభ్యులు చెప్పిన సమాచారం మేరకు... ఉద్యోగార్థులందరినీ మయన్మార్‌లో ఒక నది ఒడ్డున ఉన్న క్యాంప్‌లో ఉంచారు. చిత్రహింసలు పెట్టారు. డ్రగ్స్ తీసుకోవాలంటూ ఒత్తిడి చేశారు. నిరాకరించిన వారిపై విచక్షణారహితంగా దాడి చేశారు. వెళ్లిన 12 మందిలో విశాఖ, హైదరాబాద్‌కు చెందిన వారు ఇద్దరు... వారి చెర నుంచి తప్పించుకొని స్వస్థలాలకు చేరుకున్నారు. మిగిలిన 10 మంది అక్కడే ఉన్నారు. ఎవరూ లేని సమయంలో తల్లిదండ్రులకు ఫోన్‌లో తమ పరిస్థితిని బాధితులు వివరించారు. తాము

న్న ప్రాంతం లొకేషన్‌ను షేర్ చేశారు. తమను రక్షించాలంటూ కన్నీరు పెట్టుకున్నారు. దీంతో బెంబేలెత్తిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఇప్పటికే కడప, హైదరాబాద్ ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. ఇదే విషయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనితలను బాధితుల కుటుంబ సభ్యులు కలిశారు. స్పందించిన పవన్ కల్యాణ్, లోకేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖతో మాట్లాడారు. ఆ ఉగ్రమూకల చెరలో మనదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది వరకూ ఉన్నట్లు సమాచారం. తాము చేసుకున్న విన్నపాలపై ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలూ లేకపోవడంతో బాధితుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రాణాలతో తమ పిల్లలను ఇళ్లకు చేర్చాలని వారు కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# సెమిస్టర్‌కు కనీస హాజరు ఉండాల్సిందే

### పరీక్షలకు సంబంధించిన నిబంధన సరైందే
### బీటెక్‌పై హైకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ

బీటెక్ విద్యార్థులు సెమిస్టర్ పరీక్షలకు హాజరయ్యేందుకు కనీస హాజరుశాతం తప్పనిసరని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. దీనికి సంబంధించి జేఎన్‌టీయూ కాకినాడ, జీఎంఆర్‌ఐటీ రూపొందించిన నిబంధనలను సమర్థించింది. కనీస హాజరు నిబంధన సహేతుకం కాదని, ఏకపక్షం అంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు చట్టం ముందు నిలబడవని పేర్కొంది. సింగిల్ జడ్జి తీర్పులోని ఈ భాగాన్ని రద్దు చేసింది. అయితే, ప్రస్తుత కేసులో కోర్టు ఆదేశాల మేరకు విద్యార్థి కౌశిక్ తన 4, 5వ సెమిస్టర్‌ను కొనసాగించారని గుర్తు చేసింది. కౌశిక్ 4, 5 సెమిస్టర్లను రద్దు చేసి, తిరిగి ఆయనను 3వ సెమిస్టర్‌కు పంపించడం సముచితం కాదని అభిప్రాయపడింది. ఇలా చేయడం వల్ల కౌశిక్ అకడమిక్ ప్రయోజనాలు దెబ్బతింటాయని పేర్కొంది. జీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ అకడమిక్ రెగ్యులేషన్ 9(ఐ)(జే) ప్రకారం మేకప్ క్లాస్‌లకు హాజరుకావడం ద్వారా తగిన హాజరుశాతం సాధిస్తే పరీక్ష రాసేందుకు అర్హత సాధించవచ్చని గుర్తు చేసింది. హాజరులోపాన్ని సరిదిద్దుకునేందుకు వీలుగా మేకప్ క్లాస్‌లకు హాజరయ్యేందుకు కౌశిక్‌ను అనుమతించింది. ఈ తీర్పుని ప్రత్యేక పరిస్థితుల్లో ఇస్తున్నామని, భవిష్యత్తులో ఈ ఉత్తర్వులను ప్రామాణికంగా తీసుకోవడానికి వీల్లేదని స్పషం చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని జీఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్‌లో బీటెక్(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) అభ్యసిస్తున్న బీవీకే కౌశిక్ అనారోగ్యం కారణంగా తరగతులకు హాజరుకాలేకపోయాడు. హాజరుశాతం 65% కన్నా తక్కువగా ఉందనే కారణంతో కళాశాల యాజమాన్యం ఆయనను మూడవ సెమిస్టర్ పరీక్షలకు అనుమతించలేదు. దీంతో కౌశిక్ హైకోర్టును ఆశ్రయించగా, పరీక్షలు రాసేందుకు అనుమతించిన కళాశాల యాజమాన్యం, ఫలితాలు మాత్రం వెల్లడించలేదు. దీంతో మూడవ సెమిస్టర్ ఫలితాలు వెల్లడించడంతో పాటు నాలుగవ సెమిస్టర్ క్లాసులకు హాజరయ్యేందుకు అనుమతించేలా కళాశాల యాజమాన్యాన్ని ఆదేశించాలని కోరుతూ కౌశిక్ మరో పిటిషన్ దాఖలు చేశారు

## 15, 16 తేదీల్లో సీఎం ఢిల్లీ పర్యటన

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పర్యటన నిమిత్తం 15, 16 తేదీల్లో ఢిల్లీ వెళుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులతో సీఎం సమావేశం కానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన అంశాలను ఆయా మంత్రిత్వ శాఖలతో సీఎం చర్చించనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు అదే రోజు మధ్యాహ్నం కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష?వ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీ డాక్టర్ వికాస్ కుమార్‌తో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించనున్నారు. 16న కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం సమావేశమవుతారు. అనంతరం నార్త్ బ్లాక్‌లో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అవుతారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆయనతో చర్చించనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) నిర్వహించే బిజినెస్ కానారేన్స్‌కు సీఎం హాజరవుతారు. 17 ఉదయం 9.30కు సీఎం ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరి వస్తారు.

## రాష్ట్రానికి మరో 39,602 కోట్ల పెట్టుబడులు

720 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.తిరుపతిలో స్టార్‌టర్న్ హోటల్స్ రూ.165 కోట్లతో 5 స్టార్ హోటల్‌ను నిర్మిస్తుంది. ఇందులో 280 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. చిత్తూరులో శ్రీజా మహిళా ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ రూ.202 కోట్లతో 1400 మందికి ఉద్యోగాలు కల్పించే ఇంటిగ్రేటెడ్ డెయిరీని స్థాపిస్తుంది.విశాఖ మధురవాడలో ఫినమ్ పీపుల్ ప్రైవేటు లిమిటెడ్ రూ.205 కోట్లతో 2500 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రొడక్ట్ డెవల్‌పమెంట్, ఐటీ సర్వీసెస్ ఇంప్లిమెంటేషన్ కింద ప్రతిభావంతులకు శిక్షణ ఇచ్చే ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది.తిరుపతిలో గ్రీన్‌లాన్ లిమిటెడ్ రూ.1147 కోట్లతో 1478 మందికి ఉద్యోగాలు. ఏక్సెంట్ ఫార్మా రూ.1350 కోట్లతో 1779 మందికి ఉద్యోగాలు. కర్నూలులో అగస్త్య ఎనర్జీ ఇండస్ట్రీస్ రూ.6990 కోట్లతో 2138 మందికి ఉద్యోగాలు. కడపలో జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్స్ రూ.4500 కోట్లతో 2700 మందికి ఉద్యోగాలు. అనకాపల్లిలో రెన్యూ ఫొటోవోల్టాక్స్ రూ.3700 కోట్లతో 1200 మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర?యం.అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో లారస్ ల్యాబ్స్ రూ.5630 కోట్ల పెట్టుబడితో 6350 మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థకు 600 ఎకరాలు కేటాయింపు.విశాఖ, విజయవాడల్లో లులూ గ్రూప్ రూ.1222 కోట్లతో 1500 మందికి ఉద్యోగాలు, చిత్తూరు జిల్లా కుప్పంలో ఏస్ ఇంటర్నేషనల్ రూ.1000 కోట్లతో 2000 మందికి ఉద్యోగాలు. శ్రీకాకుళంలో వీఎసఆర్ సర్కన్ రూ.39.32 కోట్లతో 246 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టుకు భూ కేటాయింపు చేయాలని నిర?యం.మల్లవల్లిలో అవిస ఫుడ్స్ రూ.8,391 కోట్లతో 16,596 మందికి ఉద్యోగాలు కల్పించే మెగా ఫుడ్‌పార్కుకు 115 ఎకరాల కేటాయింపు.కర్నూలు, నంద్యాలలో రెన్యూ వయోమన్ పవర్ లిమిటెడ్ రూ.1800 కోట్లతో 300 మందికి ఉద్యోగాలు కల్పించే విండ్ పవర్ ప్రాజెక్టుకు ఆమోదంకర్నూలు, నంద్యాలలో రెన్యూ విక్రమ్‌శక్తి రూ.3600 కోట్లతో 760 మందికి ఉద్యోగాలు కల్పించే 600 మెగావాట్ల పవన విద్యుత్తు ప్రాజెక్టుకు ఆమోదంకడపలో జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ రూ.2000 కోట్లతో 1380 మందికి ఉద్యోగాలు కల్పించే 400 మెగావాట్ల సోలార్ పార్కుకు 2400 ఎకరాలు కేటాయింపు. శ్రీకాకుళంలో పీవీఎస్ రామ్మోహన్ కంపెనీ రూ.204 కోట్లతో 1000 ఉద్యోగాలు కల్పించే రోజుకు 30 టన్నుల కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌కు ఆమోదం.నంద్యాలలో ఆర్వీఆర్ ప్రాజెక్ట్సు రూ.4709 కోట్లతో 1200 మందికి ఉద్యోగాలు కల్పించే 800 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు ప్రాజెక్టుకు ఆమోదం. అమరావతిలో కేపీ గ్రూప్ రూ.25 కోట్లతో 500 మందికి ఉద్యోగాలు ఇచ్చే గ్లోబల్ రెన్యువబుల్ స్కిల్‌డెవల్‌పమెంట్ సెంటర్‌కు ఆమోదం.

## సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయి తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఆ సందరరేగా కుంభకోణంలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు. మరోవైపు, ఈ ఉదయం విజయసాయి చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనేవిధంగా భగవద్గీత శ్లోకాన్ని ఆయన పోస్ట్ చేశారు.


## పవన్ పై మరోసారి ప్రకాశ్ రాజ్ విమర్శలు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. నిన్న హైదరాబాద్ లో నిర్వహించిన రాజ్యభాష విభాగం స్వరో?త్సవ వేడుకల్లో పవన్ పాల్గొని హిందీ గురించి మాట్లాడారు. మాత ృభాష అమ్మ అయితే, హిందీ భాష పెద్దమ్మ అని ఆయన అన్నారు. మనం హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోయినట్టు కాదని... మనం మరింత బలపడటం అని చెప్పారు. ఇంకో భాషను అంగీకరించడం అంటే ఓడిపోవడం కాదని... కలిసి ప్రయాణం చేయడమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రకాశ్ రాజ్ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. "ఈ రేంజ్ కి అమ్ముకోవడమా... ఛీఛీ... జస్ట్ ఆస్కింగ్" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## సూళ్లూరుపేటలో భారీగా గంజాయి పట్టివేత

ఒడిశా నుంచి చెన్నైకి తీసుకెళ్తున్న రూ.20 లక్షల విలువ చేసే 70.560 కిలోల గంజాయిని సూళ్లూరుపేట పోలీసులు శనివారం పట్టుకున్నారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు సూళ్లూరుపేట పోలీసుస్టేషన్‌లో శనివారం ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. సూళ్లూరుపేట సీఐ మురళీక ృష?, ఎస్ఐ బ్రహ్మనాయుడు, తడ ఎస్ఐ కొండపనాయుడు సూళ్లూరుపేట హోలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. నెల్లూరు వైపు నుంచి చెన్నై వెళ్తున్న ఏపీ 09 సీబీ 2966నంబరు కారును తనిఖీ చేశారు. వెనుక సీటు, డిక్కీలో నాలుగు బ్యాగ్‌లలో 70.560 కిలోల గంజాయి ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న తమిళనాడుకు చెందిన టీ.బిబిన్‌నాథ్, జే.రోహన్‌ను అదుపులోకి తీసుకుని కారుతో సహా పోలీసుస్టేషన్‌కు తరలించారు. విచారించగా ఒడిశాలో తక్కువ ధరకు కొనుగోలు చేసి చెన్నైలో అధిక ధరలకు విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు అంగీకరించారు. నిందితులను అరెస్టు చేసి, వారి వద్దనున్న రెండు సెల్‌ఫోన్లు, రూ.20 లక్షల విలువ చేసే గంజాయి, కారును సీజ్ చేశారు. నిందితులు తమిళనాడులో గంజాయి రవాణా, హత్య కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు.

## ఉరకలేస్తున్న గోదావరి



గోదావరి వరద ఉరకలేస్తోంది. శనివారం సాయంత్రం నాటికి భద్రాచలం వద్ద 41.20 అడుగులకు వరదనీటి మట్టం చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువవుతోంది. పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నిండుకుండను తలపిస్తోంది. ఇప్పటికే రెండు రోజులుగా పోలవరం ప్రాజెక్టు ఎగువన ముంపు మండలాలైన కుక్కునూరు, వే లేరుపాడు మండలాల్లో సుమారు 25 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేలేరుపాడు మండలం ఎద్దువాగులోకి వరదనీరు చేరడంతో ఎగువన ఉన్న గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. కుక్కునూరు మండలం గొమ్ముగూడెం చుట్టూ వరదనీరు చేరడంతో ఆ గ్రామంలోని 250కు పైగా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. దాచారం పునరావాస కాలనీలో నిరాశ్రయులందరికీ భోజన సౌకర్యం ఏర్పాటుచేశారు. అప్పటికప్పుడు సమీపంలో బోరు తవ్వి తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, జడ్పీ సీఈవో శ్రీహరి ముంపు మండలాల్లోనే మకాం వేసి ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గోదావరి వరద మరింత పెరిగే సూచనలు కనిపిస్తుండడంతో సాధ్యమైనంత మేర పునరావాస కేంద్రాలకు తరలి రావాల్సిందిగా శనివారంనాడంతా ఆయా గ్రామాల్లో అధికారులు ప్రజలకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు.

# రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వైఖరి మార్చుకోకపోతే సిమెంట్ ఫ్యాక్టరీని ముట్టడిస్తాం.

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం. (ఏ ఐ కె ఎస్ )డిమాండ్ .

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కలవటాల గ్రామాలలో రాంకో సిమెంట్ పరిశ్రమ ఏర్పడి దశాబ్దలైన యాజమాన్యం రైతుల ద్వారా తీసుకున్న పొలాలకు నష్టపరిహారం ఇవ్వకుండా బాధిత రైతుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకపోగా రైతులకు ఇబ్బందులకు గురి చేయడము జరుగుతుందని, వీటిపై రాష్ట్ర గవర్నర్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రికి. పరిశ్రమల శాఖ మంత్రి సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు అధికారులకు, ఇతర ప్రజా సంఘాల పార్టీ నాయకులకు మెమోరాండాలు ద్వారా వారికి పంపడం జరుగుతుందని తెలిపారు. రాంకో సిమెంట్ నష్టపోయిన రైతుల కుటుంబాలను ఆదుకొని వారి సమస్యలను పట్టించుకోక ఈ కింది డిమాండ్స్ ను అమలు చేయక పోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాంకో ఫ్యాక్టరీని ముట్టడిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

డిమాండ్స్ .

1). రాంకో చుట్టూ పక్కల కాలుష్యం తో 5సం రాలుగా పంటలు నష్టపోతున్న రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని తెలిపారు.

2). భూములిచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగ,ఉపాధి కల్పించాలని అన్నారు.

3). సిమెంట్ యాజమాన్యలు రైతుల నుండి కొనుగోలు చేసి బీడు భూములుగా ఉన్న వాటి ని రైతులు సాగుచేసుకునేలా అనుమతించాలని కోరారు.

4). జి ఒ 291ప్రకారం 75% స్థానికులకు సిమెంట్ పరిశ్రమలలో ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని కోరారు.

5). 2013సం భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతు కుటుంబాల కు 20సం రాలు ఆర్థిక సహాయం సిమెంట్ కంపెనీ లు అందించాలని కోరారు.

6). భూములు లిచ్చిన రైతులకు ఉపాధి, ఉద్యోగం ఇవ్వనిపక్షం లో సిమెంట్ యాజమాన్యం ప్రతి నెల పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

7). దేవాదాయ భూములను ఆయా గ్రామాల రైతులే సాగుచేసుకోవాలి కంపెనీలు అడ్డుకోరాదు అని తెలిపారు.




8). 18గ్రామాల రైతులు తమ సాగు భూములను సిమెంట్ పరిశ్రమలకు కొల్పయారని, కాబట్టిఆసక్తి ఉన్న రైతులకు ఆ భూములలో పశుగ్రాసం పెంచుకొని తద్వారా పాడిపరిశ్రమ ద్వారా ఉపాధి కల్పించాలని అన్నారు.

9). రాంకో, అల్ట్రాటెక్, అదాని పెన్నా, తదితర సిమెంట్ పరిశ్రమ లు దుమ్ము, దూళి, కాలుష్య నివారణ కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10). సిమెంట్ పరిశ్రమ ల బాధిత గ్రామాలలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యలను కాపాడాలని కోరారు.

# అధికార పార్టీ నాయకుల మధ్య వివాదస్ప కరంగా మారిన వక్ఫ్ బోర్డు భూములలో పేద ముస్లింలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.



### సిపిఐ. ఇన్సాఫ్.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలో అధికార పార్టీ నాయకుల మధ్య వివాదాస్పదమైన బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న సర్వేనెంబర్ 2183 సర్వేనెంబర్2 179 లోని వక్ఫ్ బోర్డ్ భూములను అరులైన నిరుపేద ముస్లింలకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూముని శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, సిపిఐ నాయకులు ఎస్.హబీబ్ బేగ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ పి. సుశీలమ్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

**ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ** నంద్యాల పట్టణంలో గత నెల రోజులుగా అధికార నాయకుల మధ్య వివాదాస్పదమైన వక్ఫ్ బోర్డు భూమిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల సమితి ఆధ్వర్యంలో 2010లో పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సర్వే నెంబర్లు 2179.2183. 4 ఎకరాలలో అర్హులైన నిరుపేద ముస్లింలకు ఇళ్ల స్థలాల కై భూ పోరాటం ద్వారా గుడిసెలు వేసుకోవడం జరిగిందని, ముత్తవలి రజాక్ మియా సిపిఐ నాయకుల పైన కేసు నమోదు చేయడం జరిగిందని, 6 సంవత్సరములుగా కోర్టులు చుట్టూ తిరగడం తో అప్పటి నంద్యాల శాసనసభ్యులు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శిల్ప మోహన్ రెడ్డి ఆ ప్రాంతంలోనే నిరుపేద ముస్లిం లకు ఇళ్ల స్థలాలుగా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని వక్ఫ్ బోర్డు భూములు బడా పారిశ్రామివేతలకు కట్టె పెట్టెనందుకు అధికారికంగా కుట్ర చేస్తుందని, నంద్యాల పట్టణంలో వందల ఎకరాలు భూములు అన్యాయక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూములు రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇస్తామని హామీ మేరకు నిరుపేద ముస్లింల అందరికీ వక్ఫ్ బోర్డు భూములలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గత 2010 నుండి సిపిఐ పార్టీగా పోరాటాలు చేస్తూనే ఉన్నామని వక్ఫ్ బోర్డు అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారని, స్థానిక న్యాయశాఖ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అర్హులైన నిరుపేదల ముస్లింలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు . లేనిపక్షంలో సిపిఐ, ఇన్సాఫ్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం ప్రజలతో తిరిగి భూ పోరాటా లు నిర్వహించి వక్ఫ్ బోర్డు భూములలో గుడిసెలు వేస్తామని పై నాయకులు ప్రభుత్వ అధికారులను.వక్ఫ్ బోర్డు అధికారులను హెచ్చరించారు .

# మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మెకు ప్రజలంత సహకరించాలని విజ్ఞప్తి-సీఐటీయు.

### మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సూపర్ సిక్స్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలి.

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ లలో పనిచేసే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులంతా న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడం వలన 12వ తేదీ అర్ధరాత్రి నుండి సమ్మెలోకి వెళ్లక తప్పడం లేదని ప్రజలు అర్థం చేసుకొని కార్మికులకు సహకరించాలని కోరారు. ప్రజలకు నీరు అందకపోవడం, వీధిలైట్లు వెలగకపోవడం వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యమే దానికి ప్రజా ప్రతినిధులు, కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని,ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,కే మహమ్మద్ గౌస్ లతోపాటు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, మరి కొంతమంది మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాహయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను, కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర?యం మేరకు ఆప్కాస్ ని రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని, సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికుల అందరికీ వర్తించేలాగున జీవో వెంటనే విడుదల చేయాలని, ఇప్పటికే తల్లికి వందనం అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని, వెంటనే తల్లికి వందనం కూడా ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అందేలాగున చూడాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబాల్లో వెలుగులు నింపుతామని చెప్పినారని గుర్తు చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులు పట్టణమంతా ప్రజలకు మంచినీరును విడుదల చేయడంలోనూ విద్యుత్ అంతరాయం కలగకుండా చేయడంలోనూ రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని, అటువంటి కార్మికులకు కుటుంబాలలో ఇబ్బందులు పడుతున్నారని వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం కోసము తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని, సమస్తరం నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేశామని, ఇప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని , ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.




### ప్రభుత్వ భూములు నిన్నులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్ ఎస్ పి పార్టీ డిమాండ్.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక ఆర్ఎస్ పి కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం వేయడం జరిగింది. నంద్యాల మండలం నంద్యాల టౌన్ లో ప్రభుత్వ భూములు అనేక సర్వే నెంబర్లు ఉన్నాయని , వాటినన్ని రాజకీయ నాయకుల చేతిలో భూ కబ్జాలుగా మారుతున్నాయని ఆర్ఎస్పి పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి అప్పుపోగు సుబ్బరాయుడు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నూనెపల్లి ఆఫీసులో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నంద్యాల టౌను నంద్యాల మండలంలో అనేక సర్వే నెంబర్లలో రాజకీయ నాయకుల చేతులలో ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని ప్రభుత్వం అధికారులు ఏమాత్రం పట్టించుకోక వారికే ఆన్లైన్ ఎక్కించడం జరిగింది. ఇప్పటికైనా నంద్యాల టౌన్ లో అనేక ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని, ఎంతోమంది ఇండ్లు బాడుగకు తీసుకొని బాడిగ కట్టలేక చాలా నిరుపేదలు ఉన్నారని వారిని ఏమాత్రం పట్టించుకోలేదని ఎన్ని ప్రభుత్వాలు మారినా రెవిన్యూ అధికారులు వారికే వత్తాసు పలుకుతూ నిరుపేదలైన గుడిసెలను వేసుకున్న వాటిని మాత్రమే అధికారులు తొలగిస్తారు తప్ప రాజకీయ నాయకుల జోలికి పోరు అని ఆర్ఎస్ పి జిల్లా కార్యదర్శి అప్పో సుబ్బరాయుడు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య నాయకులు మనోహర్ రంగడు బాలుడు అమర్నాథ్ రెడ్డి హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు వచ్చేంతవరకు పోరాడుతామని ప్రభుత్వ భూములలో ఎర్రజెండాలు పార్టీ పేదలకు పంచుతామని వారు తెలిపారు.



# కాలువలు ఇలా ఉంటే చివరి ఆయకట్టుకు సాగునీరు అందేదెల




**దొర్నిపాడు జూలై 12 పల్లె వెలుగు న్యూస్** వర్షాలు సకాలంలో పడి ప్రాజెక్టులు డ్యాములు, నిండుకుండలా ఉన్నాయి, కే సి కినీళ్లు వస్తే పంటలు సాగు చేసుకోవడానికి రైతుల సిద్ధంగా ఉన్నారు, కానీ పంట పొలాలకు నీళ్లు వెళ్లే కాలువలు పూడికతో ,ముళ్లపదలతో ,పిచ్చి మొక్కలతో ,నిండి ఉండడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు వెళ్లడం ప్రశ్నార్థకమనేచెప్పాలి రైతులకు సాగునీరు అందించేందుకు నీరు చెట్టు పథకం కింద పంట పొలాలకు వెళ్లే కాలువల్లో ఉన్న పూడికను పిచ్చి మొక్కలను, ముళ్ల పొదలనుతొలగించే కార్యక్రమం చేపట్టింది ,ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రధాన కాలువైన కేసీ కాలువ కట్టపై ఇరువైపులా ఉన్న ముళ్లపదల నుతొలగిస్తూ ప్రధాన కాలువలో ఉన్న పూడికను ప్రభుత్వం తొలగించే పని చేపట్టింది అదేవిధంగా దొర్నిపాడు ఆర్చి వద్దనుండి పొలాలకు నీళ్లు వెళ్ళే కాలువలో ఉన్న పూడికను ముళ్లపదులను, పిచ్చి మొక్కలను తొలగిస్తే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అంది పంటలు పండించుకోవడానికి వీలు ఉంటుందని రైతులు కోరుతున్నారు మీరు చెట్టు లాంటి పథకం ద్వారా పనులు చేపట్టాలని రైతులు కోరుచున్నారు

# ప్రజల మెచ్చిన నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### అభివృద్ధి లో అగ్రగామి కూటమి ప్రభుత్వం అంటున్న ప్రజలు

### ఎమ్మిగనూరు పట్టణంలో ని 16 వ వార్డ్ నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 12** ఎమ్మినూరు శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఏడాది పరిపాలన లో భాగంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టణంలో ని 16వార్డులలో సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలు, లబ్ధి పొందిన పథకాల గురించి అలాగే పలు సంక్షేమాలు పై ఇంటింటికి తెలుగుదేశం లో భాగంగా కార్యక్రమం ను 16వార్డ్ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ వార్డ్ అధ్యక్షులు. %ఎ% దాదాసాహెబ్ వార్డు కార్యదర్శి యూనిట్ ఇంచార్జ్ కేఎండి ఫరూక్. మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏడాది పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ,రాష్ట్రాన్ని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి కి బాటలు వేశారాని. రాష్ట్ర పరిపాలనలో ఇచ్చిన హామీలల్లో మొదటి విడత సబ్సిడీ సిలిండర్, చదువుకున్న పిల్లలందరికీ తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ . రైతుల సంక్షేమం .యువతకు మరిన్ని ఆర్థిక ప్రయోజనాల కు పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం పై ప్రజలు హర్షించడం గర్వకారణం అన్నారు. జరిగిందని. ఎన్నికల్లో సూపర్ సిక్స్ ఇచ్చిన హామీలను పూర్తి చేసే దిశలో చంద్రబాబు కృషి అభినందనీయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కామర్తి మహేష్ 159బూత్ ఇంచార్జ్ ఎస్.కె మహబూబ్ బాషా: కళ్యాణ్ 160 బూత్ ఇంచార్జ్,రఘు ఫయాజ్, వార్డ్ మైనార్టీ అధ్యక్షుడు మాబు, సెక్రటరీ దాదా కలందర్,%ఖూా% సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక కృషి.

### దక్షిణ మధ్య రైల్వే జోనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ (జెడ్ ఆర్ యు సి సి )ఎ. వెంకట రంగయ్య.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక కృషి చేస్తున్నారని దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ ఎ. వెంకట రంగయ్య అన్నారు. శనివారం నంద్యాల రైల్వే స్టేషన్ మేనేజర్ చంద్రశేఖర్ తో వెంకట రంగయ్య సమావేశమై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. నంద్యాల రైల్వే స్టేషన్ లో సమస్యల గురించి తెలుసుకున్నారు. డబలింగ్ పనులు, స్టేషన్ లో డ్రింకింగ్ వాటర్ గురించి , స్టాల్ లలో రేట్లు , లిఫ్ట్, నూతన ట్రైన్ ల ఏర్పాటు రేణిగుంట / తిరుపతి కి మధ్యాహ్న సమయం లో ప్యాసింజర్ / ఇంటర్సిటీ గురించి , నంద్యాల నుంచి గుంతకల్ కి డే టైమ్ లో ప్యాసింజర్ / ఇంటర్సిటీ ట్రైన్ ఏర్పాటు గురించి, కరోనా టైమ్ లో రద్దు చేయబడిన ప్యాసింజర్ ట్రైన్ ల గురించి, గుంటూరు బినంద్యాల బి తిరుపతి ట్రైన్ కు కోయిలకుంట్ల లో స్టాప్ గురించి ,బేతంచర్ల స్టేషన్ లో ఎక్స్ ప్రెస్ ట్రైన్ ల స్టాప్ గురించి , గుంటూరు బి ఔరంగాబాద్ (17253/17254) ట్రైన్ కు పాణ్యం, బుగ్గనిపల్లె, మల్కాపురం లలో స్టాప్ ఏర్పాటు, నంద్యాల రైల్వే స్టేషన్ లో కొత్త రాతి నంది విగ్రహం ఏర్పాటు , గాజులపల్లి రైల్వే స్టేషన్ పేరులో మహానంది అని పేరు వచ్చేలాగా ( గాజులపల్లిబి మహానంది రోడ్ ) ఏర్పాటు గురించి, కొత్త రైల్వే జోన్ ( విశాఖ) శ్రీధర్ గురించి చర్చించారు. ఉన్నత అధికారులు దృష్టికి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పారు.

### ముదురాళ్ళపల్లెలో అత్యంత వైభవంగా శ్రీదేవి , భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి

# కళ్యాణం రమణీయం - కమనీయం.







చాగలమర్రి , పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం ముదురాళ్ళపల్లే గ్రామంలో పూజారి వెల్లాల సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యములో వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి నెల శ్రవణా నక్షత్రం సంధరేగా ఆలయములో కళ్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ పెద్దలు తెలిపారు.అనంతరం దేవాలయము చుట్టూ పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.పూజారి ఆదినారాయణ ఆధ్వర్యములో వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు జరిపి హారతులు ఇచ్చారు.భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో భగవంతుని వేడుకున్నారు. పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని పద్మావతి , ఉభయదాతలు తిప్పసాని జ్వాలా రెడ్డి సతీమణి వీరమ్మ కుమారుడు తిప్పసాని ఆనంద్ కుమార్ రెడ్డి సతీమణి తుషార , కుమారుడు లోహితాక్ష ఆదిత్య రెడ్డి , తిప్పసాని సుదర్శన్ రెడ్డి సతీమణి శోభారాణి కుటుంబ సభ్యులు , ఆలయ పెద్దలు , గ్రామ భక్తులు , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.







## చెంచు గిరిజన మహిళలకు చీరలు పంపిణి



శ్రీశైలం. జూలై 12 . (పల్లె వెలుగు ):చెంచు గిరిజన గుండెలలో నివాసం ఉంటున్న చీరలు మరియు టీ షర్ట్స్ పంపిణి చేసిన జేఎస్అర్ ఫ్రెండ్స్ సంస్థ చైర్మన్ చెల్వ రాజు వారి బృందం పంపిణి చేయడం జరిగింది.దోర్నాల మండలం పరిధిలో చెరువు గూడెంలో నివాసితులు చెంచు గిరిజన మహిళలకి జేఎస్అర్ ఫ్రెండ్స్ సెల్వరాజ్ మరియు వారి బృందం, కిరణ్ నాయక్ తదితరులు వారు కలిసి చెంచు గూడెలు నివసితులకి చీరలు మరియు టీ. షర్ట్స్ మల్లికార్జున చెంచు గిరిజనా గూడెం లో ఉంటున్న చెంచు గిరిజిన మహిళలకి చీరలు మరియు టీ. షర్ట్స్, చెంచు గిరిజన విద్యార్థులకి నోట్ బుక్స్ మరియు పలకలు, వై. చెర్లోపల్లి గ్రామం లో కొత్త కాలానిలో చిన్న పిల్లలకి పలకలు మరియు నోట్ బుక్, వితంతులకి చీరలు వాళ్ళ అందరికి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది .ఈ పంపిణి కార్యక్రమంకి ముఖ్య అతిథిగా కొమరంభీమ్ ఆదివాసీ చెంచు గిరిజన సంక్షేమ సంగం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదం, కిరణ్, ఆనంద్, చిన్ని ,పి.గాలేయ్య మరియు చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన......ఎస్సై మహమ్మద్ రఫి.



రుద్రవరం.పల్లె వెలుగు : రోడ్డు భద్రతపై ఆలమూరు గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ

కర్నూల్ రేంజ్ డీఐజీ ఆదేశాల మేరకు మరియు నంద్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గారి సూచనలతో ప్రతి శనివారం రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా రుద్రవరం మండలం, ఆలమూరు గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించి, రోడ్డు ప్రమాదాలు, కొత్తగా పెరిగిన జరిమానాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం దాని పర్యవసనాలు, అతివేగంగా మైనర్లు వాహనాలు నడపడం, వాహనాల ఇన్సూరెన్స్ యొక్క ప్రాముఖ్యత తదితర విషయాల గురించి హెచ్చరిస్తూ తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోండి.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.

రుద్రవరం.పల్లె వెలుగు : అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాల ను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు, రుద్రవరం మండల సహాయ కార్యదర్శి జి. శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం వారు మీడియా తో మాట్లాడుతూ జిల్లాలో నిన్న ఒక్కరోజే అప్పుల భారంతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం చాలా విచారకరం అన్నారు. చనిపోయిన రైతుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన రైతు నంద్యాల భాస్కర్ రెడ్డి, బండి ఆత్మకూరు మండలం గ్రామానికి చెందిన ఖాతా వెంకటసుబ్బయ్య, ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన పొగాకు పండించిన రైతు రమణారెడ్డి వ్యవసాయం కోసం విపరీతంగా పెట్టుబడులు పెట్టినారని, తమకున్న సొంత పొలంతో పాటు కౌలుకు తీసుకొని సాగు చేశారు. పంట చేతికి వచ్చిన తర్వాత సకాలంలో ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధరలకు పండించిన పంటలను కొనుగోలు చేయకపోవడం వల్ల మధ్య దళారీలకు తక్కువ రేట్లకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోయారు.పెట్టుబడికి సరిపడ దిగుబడి రాక, మద్దతు ధరలు అమలు జరగక తీవ్రంగా నష్టాల పాలైన రైతులు అప్పులు చెల్లించలేక, అప్పులు ఇచ్చిన వడ్డీ వ్యాపారులకు అప్పులు చెల్లించలేక , వారి ముందు తలెత్తుకొని తిరగలేక మనోవేదనతో కృంగిపోతు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి



పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు అమలు జరిపి ఉంటే రైతులకు ఆత్మహత్యలు చేసుకుని పరిస్థితి ఉండేది కాదు. కావునజిల్లాలో జరిగిన రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలని, చనిపోయిన వారి కుటుంబాలకు తక్షణమే కుటుంబానికి 10 లక్షల సహాయం అందించాలని కోరారు. అలాగే పెరుగుతున్న రైతాంగం ఆత్మహత్యలను అరికట్టుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం వాడే అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, రసాయనిక, క్రిమిసంహారక ఎరువుల ,మందుల ధరలు మరియు సేద్యపు ఖర్చులు తగ్గించాలని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా సీటు ప్లస్ 50 ఫార్ములా ప్రకారం మద్దతు ధరలు నిర?యించి చట్టబద్ధత కల్పించాలని, వ్యవసాయం కోసం రైతాంగం చేసిన అప్పులన్నీ దేశ వ్యాప్తంగా రద్దు చేయాలని కోరారు.

## ప్రభుత్వ సెలవుల రోజు స్కూల్స్, కాలేజీలు నడుపుతూ ప్రవేట్ టీచర్లను విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న స్కూల్స్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి. డి వై ఎఫ్ ఐ.



పల్లె వెలుగు నంద్యాల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సెలవులు అన్ని రంగాలకు వర్తింపచేయడం జరిగింది. అదే విధంగానే విద్యారంగానికి కూడా ప్రభుత్వ సెలవులు ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు అయినా గవర్నమెంట్ స్కూల్స్, కాలేజీలు కి ఇవ్వడం జరుగుతుంది. కానీ ప్రభుత్వం ఇచ్చిన సెలవులను లెక్కచేయకుండా ఇష్టరాజ్యంగా నంద్యాల జిల్లాలో కానీ నంద్యాల పట్టణంలో కొన్ని ప్రైవేటు కళాశాలలు, ప్రైవేట్ స్కూల్స్ క్లాసులు నిర్వహించి ఆ క్లాసులకు ప్రైవేట్ టీచర్లు రావలసిందిగా ఒత్తిడికి గురి చేస్తున్నారు. ప్రభుత్వ సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ అన్నారు. అదే విధంగానే కొంతమంది ప్రవేట్ టీచర్లు ప్రభుత్వ ప్రకటించిన సెలవుల్లో అన్నిటికి సెలవులు ఇస్తున్నారు. కానీ మా ప్రైవేట్ కళాశాలలో స్కూళ్లలో క్లాసులు ఈరోజు ఉంటాయి. మీరు తప్పనిసరిగా రావాలి అని అంటున్నారు. సెలవులు వచ్చేది అప్పుడప్పుడు సెలవులు వచ్చినప్పుడు కుటుంబంతో పిల్లలతో ఉండాలని ఎవరైనా భావిస్తారు. కానీ అటువంటి భాగ్యం మా ప్రవేట్ టీచర్లకు లేదు క్లాసులకు రాకపోతే మిమ్మల్ని తీసివేస్తాము అని మేనేజ్మెంట్ అంటుంది. ప్రభుత్వ సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తే ఒకవైపు మాకు మానసిక ఒత్తిడి ఉంటుంది. పిల్లలకు ఒత్తిడి పెరుగుతుంది అని ఆవేదన వ్యక్తపరిచారు అని ఆయన అన్నారు. ప్రభుత్వం నిబంధనలు లెక్కచేయకుండా ఇష్టారాజ్యంగా సెలవుల పూట క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీలు స్కూల్ పై ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి చర్యలు తీసుకోవాలని నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కమిటీగా కోరుతున్నామని నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. లేని పక్షాన ప్రైవేట్ టీచర్లను విద్యార్థులను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి నాగన్న, హరీష్, సంజయ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి





## నగరపాలక కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, 5వ శానిటేషన్ డివిజన్ కార్యాలయం, గడియారం ఆసుపత్రి, పాత తుంగభద్ర పంప్ హౌస్, వాహనాల మరమ్మత్తుల షెడ్, గార్గేయపురం డంప్ యార్డులో బయోమైనింగ్, శునకాల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా పనులను ఏయే దశలో ఉన్నాయని, వాటి పురోగతిపై ఆరా తీశారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకోవాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం తగదని సూచించారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గడియారం ఆసుపత్రి ఆధునికీకరణ పనులు, బయో మైనింగ్, శునకాల సంతాన నియంత్రణ ఆపరేషన్లు మరింత వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీలో మహిళా పోలీస్‌లు ఆభరణాలు ధరించడం, మేకప్ వేసుకోవడంపై బీహార్ పోలీసుల నిషేధం

మహిళా పోలీసులు డ్యూటీలో ఉన్నప్పుడు నగలు ధరించకూడదని, మేకప్ వేసుకోకూడదని బీహార్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆదేశాలు జారీచేసింది. దీనిని అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించింది. అదనపు డైరెక్టర్ జనరల్ (లా) పంకజ్ దరాద్ సంతకంతో ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. కానిస్టేబుళ్ల నుంచి సీఐల వరకు అందరికీ ఈ ఆదేశాలు వర్తిస్తాయని ఆదేశాల్లో పేర్కొన్నారు. అలాగే, ముక్కు, చెవులకు రింగులు ధరించడం, గాజులు, ఆభరణాలు ధరించడం, విధుల్లో ఉన్నప్పుడు కాస్మొటిక్స్ ఉపయోగించడంపైనా నిషేధం విధించారు. మహిళా పోలీసులు యూనిఫాం, ఆభరణాలు ధరించి భారీ మేకప్‌తో చేస్తున్న రీల్స్ వైరల్ కావడంతో ఈ ఆదేశాలు జారీచేశారు. ఇటువంటివి చేయడాన్ని సర్వీస్ నిబంధనల ఉల్లంఘనగా హెడ్ క్వార్టర్స్ పేర్కొంది. అంతేకాదు, ఇది పోలీసు మర్యాద, వృత్తి నైపుణ్యానికి మచ్చ అని తెలిపింది. రీల్స్ చేయడం, సోషల్ మీడియాలో ఆయుధాలు ప్రదర్శించడం, డ్యూటీలో ఉండగా మ్యూజిక్ వినేందుకు, వ్యక్తిగతంగా కాల్స్ చేయడం కోసం బ్లూటూత్‌ను ఉపయోగించడాన్ని కూడా ఉల్లంఘన జాబితాలో చేర్చారు. ఇలాంటివి విధుల నుంచి దృష్టిని మరలుస్తాయని ఏడీజీ పంకజ్ దరాద్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బ్రహ్మంగారి మఠం జూలై 12 పల్లె వెలుగు బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లెపల్లె వద్ద రోడ్డు ప్రమాదంలో కాశి నాయన మండలం ఇటుకుల పాడు గ్రామానికి చెందిన సుబ్బరాయుడు ఆచారి వయస్సు (70) మృతి చెందాడు. బ్రహ్మంగారిమఠంలో ఉన్నటువంటి కొడుకును చూసేందుకు వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది.



# అవినీతి ఆరోపణలు కలిగిన ప్రిన్సిపల్ ను విధుల నుండి తొలిగించాలి

**చెట్లను నరికి విక్రయం జరిపిందంటే హాస్టల్లో ఎంత అవినీతి జరుగుతుందో ఎవరికి తెలుసు... రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట అధ్యక్షులు జగన్ డిమాండ్...**




**రాజుపాలెం మండలం జులై 12 పల్లె వెలుగు** వెల్లాలా అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని తక్షణమే విధుల నుండి తొలగించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, రాజుపాలెం మండలం పరిధిలోని వెల్లాలా అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తొలిశమ్మ గారు విద్యార్థులు ఉన్న టైంలో చెట్లను నరికితే ఎక్కడ బయటకు తెలుస్తుంది అనే ఉద్దేశంతో స్కూల్ తెరవక ముందే పాఠశాల పరిధిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో దాదాపు 25 సంవత్సరాలుగా పెరిగిన పెద్ద చెట్లను ఒక చిన్న సాకుతో కరెంటు తీగలకు అడ్డు వస్తున్నాయని చెప్పి వాస్తవానికి ఒక చెట్టు మాత్రమే అడ్డం ఉంటే ఈ సాకుతో దాదాపు లక్షల విలువ చేసే చెట్లను నరికించి విక్రయం జరిపిందని వారు విమర్శించారు, హాస్టల్లో చిన్నచిన్న వర్క్స్ కు సంబంధించి మిగిలిన ఐరన్ ప్లాస్టిక్ పైపులు మిగిలిన పుస్తకాలను అమ్ముకోవడం జరిగిందని వారు తెలియజేశారు, ఇవన్నీ ఎక్కడ బయటపడతాయని ఉద్దేశంతో హాస్టల్లో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకుండా మెయింటెనెన్స్ చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఒక ప్రిన్సిపల్ గా ఉండి హాస్టల్ క్వార్టర్స్ లో ఉండాలి కానీ ఆమె నివాసానికి అప్ అండ్ డౌన్ చేస్తూ విద్యార్థుల పర్యవేక్షణ చూసుకోకుండా మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా హాస్టల్లో సన్న బియ్యం వచ్చినప్పటికీ స్టోర్ బియ్యం తోనే విద్యార్థులకు భోజనం పెడుతూ మెనూ బిల్లులను అన్యాక్రాంతం చేస్తుందని వారు విమర్శించారు, ఇక్కడ నేనే రాజు నేనే మంత్రి నేను చెప్పిందే శాసనం అన్న విధంగా వ్యవహరిస్తూ పేద విద్యార్థుల సీట్ల విషయానికి వస్తే ఒక్కో సీటు కు 10 వేల నుండి 20 వేల వరకు వసూలు చేస్తుందని వారు తెలియజేశారు, నామమాత్రానికి ఎంట్రన్స్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి, అని చెప్పి ఎగ్జామ్ రాసిన పిల్లల మార్క్స్ ఇంతవరకు తెలియని పరిస్థితి ఎక్కడ సీటు వచ్చిందో ఎవరికి సీట్ రాలేదో విద్యార్థుల తల్లిదండ్రులు అయోమయంలో ఉన్నారు, ఎవరు డబ్బులు ఇస్తే వారికి సీటు అలాట్మెంట్ ఇలా పేద విద్యార్థుల సీట్లు కూడా అమ్ముకోవడం లో ఈమె ముందంజలో ఉన్నారని వారన్నారు, తక్షణమే వీటన్నింటినీ జిల్లా కలెక్టర్ గారు అంబేద్కర్ గురుకుల పాఠశాల డిస్టిక్ కోఆర్డినేటర్ గారు చర్యలు తీసుకొని వెల్లాల గురుకుల పాఠశాల పై పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ జరిపి ఇక్కడి ప్రిన్సిపాల్ ను విధుల నుండి తొలగించాలని లేనిపక్షంలో ఆర్ ఎస్ ఓ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం....

# మోటార్ సైకిల్ ఢీ తండ్రి కొడుకులకు గాయాలు

**బండి ఆత్మకూరుపల్లి వెలుగు జూలై 12:** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పార్నపల్లె గ్రామం వద్ద జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులకు గాయాలు అయ్యాయని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. పార్లపల్లి గ్రామానికి చెందిన దుద్దుకూరు సుంకన్న (39) అతని కుమారుడితో పాటు మూడు చక్రాల సైకిల్ పై పార్నపల్లె గ్రామంలో నుండి కాకునూరు రోడ్డులో గల పిల్ల కాలువ వద్దకు పహిర్ భూమికి వెళ్తున్నారని తెలిపారు. అదే సమయంలో వడ్డే శ్రీకాంత్ అను వ్యక్తి తన యొక్క ఏపీ 39కే సున నాలుగు 0497 మోటార్ సైకిల్ పై వచ్చి దుద్దుకూరు సుంకన్న మూడు సైకిల చక్రాల సైకిల్ కు గుద్దడం జరిగిందని ఎస్సై తెలిపారు. దీంతో మూడు చక్రాల సైకిల్ పై ఉన్న సుంకన్న తో పాటు అతని కుమారుడి కింద పడగా ఇరువురికి రక్త గాయాలయ్యాయని తెలిపారు. ఈ మేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జగన్మోహన్ వివరించారు. బాధితుడు సుంకన్న కొద్దికాలం క్రితం జరిగిన యాక్సిడెంట్లో ఓ కాలును పోగొట్టుకున్నాడని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# ప్రజల సమస్యలు పట్టించుకోని కూటమి ప్రభుత్వం

**రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్.ఎం.పి.ఐ )**
**రాష్ట కార్యదర్శి గుజ్జుల రమణయ్య డిమాండ్**



**కడప ఇన్చార్జ్ జూలై 12 పల్లె వెలుగు** కడప నగరంలోని కోప్పర్తి గ్రామపంచాయతీ సమీపంలో గత ప్రభుత్వము ఎంతో అట్టహాసంగా చేపట్టిన జగనన్న కాలనీ లో దాదాపు 5700 కుటుంబాలకు ఇంటి స్థలాలు కల్పించి వారికి పక్కా గ ృహాలు నిర్మించడం జరిగినది. ఈరోజు ఉదయం రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్.ఎం.పి.ఐ ) ఆధ్వర్యంలో పార్టీ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ సందర్శించడం జరిగినది సందరరేగా ఆర్.ఎం.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య గారు మాట్లాడుతూ జగనన్న కాలనీలో నివాసముంటున్న కొంతమంది ఇప్పటికే ఇండ్లు పూర్తిచేసుకుని అక్కడే నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు కూలీ పనులు చేసుకొని చాలీచాలని బ్రతుకులతో వారు అక్కడ నివసిస్తున్నారు వారికి కావలసినటువంటి సిమెంట్ రోడ్లు గాని మంచినీటి సౌకర్యం కానీ వీధిలైట్లు గాని డ్రైనేజీ వ్యవస్థ గాని, వీధి కుళాయిలు కానీ ఏ ఒక్కటి కూడా అమలుపరచకుండా ఒక పాఠశాల కానీ నిర్మించకుండా కూటమి ప్రభుత్వం జగనన్న కాలనిల పై చాలా అలసత్వం వహిస్తుందా ఈ సందరరేగా వారు వాపోయారు . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్కడ నివసిస్తున్న ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగనన్న కాలనీ లలో నివసిస్తున్న ప్రజలకు మెయిన్ రోడ్డు నుండి కాలనీ లోపలికి వెళ్ళాలి అంటే చీకటి పడితే దారిలో ఏముంటాయో తెలియక వారి బాధలు ఎవరికి చెప్పుకోలేక లబోదిభోమంటూ రోడ్డు వస్తే లేక ఎటువంటి రవాణా సౌకర్యం లేక చాలా అవస్థలు పడుతూ ఉంటే అటు కార్పొరేషన్ అధికారులు ఇటు రెవెన్యూ యంత్రాంగం పట్టినట్లు చూస్తూ ఉండడం చాలా హాస్యాస్పదం.ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి వారికి రవాణా సౌకర్యం మరియు మెయిన్ రోడ్డు నుండి జగనన్న కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఈ సందరరేగా వారు తెలియజేశారు లే జగనన్న కాలనీలో నివసించే ప్రజలందరినీ ఏకం చేసి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఈ సందరరేగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిఐ జిల్లా కార్యదర్శి కొడవటికంటి నాగరాజు మరియు కడప నగర నాయకులు రమేష్, సుబ్బరాయుడు , మల్లారెడ్డి, రవి, లక్ష్మీదేవి, నాగ మునెమ్మ, రమాదేవి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



# మహానందిలో జడ్జి పూజలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఆళ్లగడ్డ జడ్జి భాస్కర్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. శనివారం వీరికి టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

# 11వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి



**పోరుమామిళ్ల జూన్ 12 పల్లె వెలుగు** జననం: 31-05-198 మరణం: 12-07-2014 స్థలం: టేకూరు గ్రామం, పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల మండలానికి చెందిన విశిష్ట దళిత నేత, సీనియర్ నాయకుడు ముత్యాల చిన్న రాయుడు గారి జేష' పుత్రుడు, యువ నాయకుడు ముత్యాల ప్రేమ్ కుమార్ గారు 11 సంవత్సరాల క్రితం ఇదే రోజు మాకు దూరమయ్యారు. ఆయన చిన్ననాటి నుంచీ వినయంగా, ఓర్పుగా, ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ జీవించారు. కుటుంబానికి అండగా, మిత్రులకు ఆపత్బాంధవంగా నిలిచారు. సమాజానికి సేవ చేయాలనే తపన ఆయన ఆలోచనల్లో ప్రతి రోజూ కనిపించేది. ఈ వర్ధంతి సందరరేగా తల్లిదండ్రులు, బావగారు, అక్కగార్లు, మేనకోడళ్ళు, మేనఅల్లుళ్లు, మేనల్లుళ్లు, బంధుమిత్రులు మరియు టేకూరు గ్రామ ప్రజలు కలిసి ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ, గుండెల్లో చిరస్థాయిగా నిలిపుకున్నారు. అతని ప్రేమకు, వ్యక్తిత్వానికి ఇది మా నివాళి...

# శ్రీశైలం డ్యామ్ కు కొనసాగుతున్న వరద ఉద్ృతి ప్రాజెక్టు 1 గేటు 10 అడుగుల మేర ఎత్తివేత



**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్.....** నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద శ్రీశైలం ప్రాజెక్టు 1 గేటు 10 అడుగుల మేర ఎత్తివేశారు డ్యామ్ గేట్లపై నుంచి క ృష?మ్మ నాగార్జునసాగర్ వైపు పరుగులు పెడుతుందిడ్యామ్ 1 రేడియల్ క్రస్ట్ గేటు ద్వారా 81వేల 057 క్యూసెక్కుల వరదనీరు దిగువ నాగార్జునసాగర్ కు డ్యామ్ అధికారులు విడుదల చేస్తున్నారు అయితే ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి 27 వేల 157 క్యూసెక్కుల వరదనీరు సుంకేసుల నుంచి 39 వేల 170 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది దీనితో వరద ఉద ృతి కొనసాగుతుండటంతో జలాశయం 1 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లోగా 1 లక్ష 53 వేల 120 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 95 వేల 534 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883.00 అడుగులగా ఉంది పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 204.3520 టీఎంసీలుగా నమోదైంది శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది....

# సీపీఐ 25వమహాసభలుజయప్రదం చేయాలి బీ సీపీఐ




**పోరుమామిళ్ల జూన్ 12. పల్లె వెలుగు** ఈనెల 22,23,24 వ తేదీలలోకడప జిల్లా బద్వేలు పట్టణంలోజరిగేజిల్లా 25 వ మహాసభలను జయప్రదం చేయాలని పోరుమామిళ్ల మండల సమితికార్యదర్శిరవికుమార్,సహాయ కార్యదర్శులు కేశవ,పిరోజ్ లు తెలిపారు. పోరుమామిళ్ల పట్టణం లో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివ ృద్ధి కై బద్వేలు లో జరుపుతున్న 25వ జిల్లా మహాసభ ను నిర్వహిస్తున్నా రన్నారు. ఈమహాసభలకు కార్మికు లు,ప్రజాసంఘాలనేతలుతమవంతుగా సహకారాన్ని అందించి,విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరుపాల్గొనివిజయవంతం చేయాలన్నారు. ఈమహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక ృష? కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసు, గుజ్జుల ఈశ్వరయ్య,జగదీష్, శివారెడ్డి, కడపజిల్లా కార్యదర్శి గాలి చంద్ర,రాష్ట్ర, జిల్లా,మండలాల కార్మికులు, ప్రజాసంఘాల నేతలు హాజరుకానున్నారన్నారు.అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అటవీ భూమిలోని దుకాణాలు తొలగించాలి




**మహానంది, పల్లె వెలుగు** మహానంది గ్రామం పార్వతీపురం కాలనీలో అటవీ భూమిలో నిర్మించిన దుకాణాలను వెంటనే తొలగించాలని మహానంది డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హైమావతి ఆదేశించారు. శనివారం షాపు యజమానులతో ఆమె మాట్లాడారు. అటవీ శాఖ భూమిలో ఏర్పాటు చేసిన దుకాణాల తొలగింపునకు ఇచ్చిన గడువు ముగిసిందన్నారు.అటవీ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు షాపులను స్వఛరేదంగా తొలగించకపోతే అటవీ శాఖ సిబ్బందే, తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# శ్రీశైలం జలాశయం వద్ద భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్ నుంచి శ్రీశైలం భారీగా వాహనాల రాక**
**శ్రీశైలం డ్యామ్ పరిసరాల్లో 10 కిలోమీటర్ల మీద భారీగా ట్రాఫిక్ జామ్**
**ఆలస్యంగా శ్రీశైలం వైపు కదులుతున్న వాహనాలు**
**వరుస సెలవులు కావడంతో**
**శ్రీశైలం మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు**



**పల్లె వెలుగు శ్రీశైలం....** నంద్యాల జిల్లా శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది డ్యామ్ గేట్లను ఎత్తడంతో శ్రీశైలానికి భారీగా తరలివస్తున్నారు పర్యాటకులు ఇదే క్రమంలో దోమలు పెంట నుంచి సున్నిపెంట వరకు వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతూ మూడు గంటలుగా రహదారిపై నిలిచిపోయాయి వాహనాలు అంతేకాకుండా శని ఆదివారం సెలవులు కావడంతో శ్రీశైల దైవ దర్శనార్థం వచ్చే భక్తులతో పాటు శ్రీశైలం జలాశయం నుంచి జాలువారే క ృష?మ్మ పరవళ్లను చూసేందుకు భారీగా సొంత వాహనాల్లో తరలివస్తున్నారు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇదే సందరరేలో లింగాల గట్టు గ్రామంలో జోరుగా చేపల అమ్మకాలు సాగిస్తుండడంతో ట్రాఫిక్ రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది శ్రీశైలం రెండవ పట్టణ పోలీస్ అధికారులు ట్రాఫిక్ రాకపోకలకు ఏర్పడిన అంతరాయాన్ని నియంత్రించే విధంగా చర్యలు చేపట్టారు...

# శ్రీ కామేశ్వరి అమ్మవారికి ఆషాడ మాసం సారె సమర్పణ..





**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో ఆషాడమాసం సారే సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం నంద్యాలకు చెందిన ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకులు మునగనూరు శ్రీలక్ష్మి,శ్రీదేవి,నాగ శైలజల ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలు పాల్గొని అమ్మవారికి సారే తీసుకువచ్చారు. ముఖమండపం వద్ద ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, వేద పండితులు రవిశంకర అవధాని స్వాగతం పలికారు. అనంతరం వారు క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అమ్మవారికి పుట్టింటి సారేగా పట్టుచీర పసుపు కుంకుమ, గాజులు, సౌభాగ్య ద్రవ్యాలు సమర్పించారు. సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల వేదమంత్రాలతో అమ్మవారికి అలంకరించారు. సారే తీసుకు వచ్చిన మహిళలకు వేద ఆశీర్వచనాన్ని అందించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు



# మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక



జమ్మలమడుగు జూలై 12 పల్లె వెలుగు మాల మహానాడు, జి చెన్నయ్య వర్గం, కడప జిల్లా,అధ్యక్షులు, జేషధి భాస్కర్ ఆధ్వర్యంలో, జమ్మలమడుగు నియోజకవర్గము, నందు, మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక, సందర్భంగా, కడప జిల్లా అధ్యక్షులు, జేషధి భాస్కర్ మాట్లాడుతూ, జమ్మలమడుగు నియోజకవర్గంలో, దళితులకు ఎలాంటి సమస్యలు ఉన్న, ఏ అధికారులైనా సమస్యల పట్ల పలకకుండా ఇబ్బందులకు గురిచేసిన మా యొక్క దృష్టికి వస్తే కచ్చితంగా మీ సమస్యను ఎదుర్కొనే దానికి సిద్ధంగా ఉంటామన్నారు ముఖ్యంగా నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైనటువంటి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు చెన్నయ్య సార్ వర్గానికి ఎక్కడా చెడ్డ పేరు తీసుకురాకుండా , మన దగ్గరికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యను ఎదుర్కొనే దానికి సిద్ధంగా ఉండాలన్నారు చాలామంది నిరుపేదలు ఉన్నారు ఎంతో బాధతో ఆవేదనతో వచ్చిన వారికి మనము ముందుండి సహాయం చేయాలన్నారు, అన్యాయం జరిగిన చోట ప్రశ్నించడమే మా అజెండా, ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ మీద అవగాహన కలిగి నడుచుకోవాలన్నారు , అధికారులను ఎంతటి వారినైనా గౌరవించుకోవాలన్నారు మన దగ్గరకు వచ్చిన సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం చేసే దానికి సిద్ధంగా ఉండాలన్నారు , కడప జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క మండలంలో మండల విద్యాశాఖ అధికారులు ఉన్నారు ,ప్రతి ఒక్క ప్రైవేటు స్కూలు యాజమాన్యంపై చర్యలు లేవన్నారు లక్షలు సంపాదిస్తున్నారు బుక్స్ ఐడి కార్డు అత్యధికంగా ఫీజులు మరియు వ్యాన్ ఫీజులు వసూలు చేస్తున్నారు కనీసం విద్యార్థులకు మైంటెన్స్ స్కూల్లో గ్రౌండ్ ఉండదు బాత్రూంలు ఉండవు లేటిన్ రూములు ఉండవు ఏమాత్రం లేని స్కూల్ ల్లో ఎన్ని ఉన్నాయి, ప్రతి ఒక్క ఫిర్యాదులు వస్తున్న పక్కన వేసి చూసి చూడనట్టు ఉన్నటువంటి అధికారులు ఒక్కరోజైనా పలానా స్కూల్ మీద రైట్ చేసామూ చర్యలు తీసుకున్నామూ అనేటువంటి సందర్భం ఏమైనా జిల్లాలో ఉందా విద్యార్థుల తల్లిదండ్రుల రక్త మాంసములు తింటున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు ఎక్కడ డీఈఓ గారు ఆర్ జె డి గారు , మైదుకూరులో , ప్రతి ఒక్క ప్రైవేట్ స్కూల్లో పబ్లిక్ గా బుక్స్ అమ్ముతున్నారు , ప్రజా సంఘ నాయకులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే చందా ఇవ్వలేదని ఫిర్యాదు చేశారని మాపై బురద జల్లడము , విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారు డబ్బులు అత్యధికంగా తీసుకుంటున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము , యూకేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు దోచుకుంటున్నారు , ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకుంటున్న అధికారులారా చర్యలు ఎక్కడ పెద్ద పెద్ద స్కూలు యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న అధికారులు , ఈ విషయంపై గౌరవ కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరు ఐక్యతతో రాజ్యాధికారం సాధించాలని పిలుపునిస్తున్నాను , ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్, అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కట్టుబడి ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు అంబేద్కర్ ఒక్క మాల మాదిగలకు మాత్రమే కాదు యావత్తు భారతదేశ ప్రపంచానికి అందరికీ అంబేద్కర్ అందరివాడు అది తెలుసుకోవాలన్నారు

# టిప్పర్ ఢీ



దువ్వూరు మండలం జూలై 12 పల్లె వెలుగు పోలీస్ స్టేషన్ పేరు:దువ్వూరు పోలీస్ స్టేషన్ ఘటన తేదీ & సమయం: 12.07.2025, ఉదయం 6:00 గంటలకు ఘటన స్థలం:లిలి హైవే ధాబా సమీపంలో, ఎన్.హెచ్--40 (కర్నూలు నుండి కడప హైవే), దువ్వూరు మండలం, కడప జిల్లా ఫిర్యాదు సమయం:లి అదే రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు నల్లమగారి నాగలక్ష్మి, వయస్సు: 21 సంవత్సరాలు, డబ్ల్యు/ఓ మద్దూరి రామాంజనేయులు, కులం: రాజక, వెలవలి గ్రామం, రాజుపాలెం మండలం, కడప జిల్లా, ఫోన్: 8106238147

మృతుడు వివరాలు పేరు: నల్లమగారి బాల నాగయ్య, వయస్సు: 43 సంవత్సరాలు, లితండ్రి పేరు: పెద్ద నాగన్న నివాసం: వెలవలి గ్రామం, రాజుపాలెం మండలం, కడప జిల్లా, లిసంబంధం: ఫిర్యాదుదారి తండ్రి

ఘటన వివరాలు 12.07.2025 ఉదయం 6:00 గంటల సమయంలో, రాజుపాలెం మండలంలోని వెలవలి గ్రామానికి చెందిన నల్లమగారి బాల నాగయ్య (మృతుడు) మరియు అతని మరిది మద్దూరి హుస్సైనయ్య బైక్ నెంబర్ ఏపీ40 జు+ 2737 (ఒహా రాజూవతీ ఖా%) పై వెలవలి నుండి మైదుకూరు వైపు బయలుదేరారు. బైక్‌ను మద్దూరి హుస్సైనయ్య నడుపుతుండగా, బాల నాగయ్య పిలియన్ రైడర్‌గా ఉన్నారు. వారు దువ్వూరు మండలంలోని హైవే ధాబా సమీపానికి చేరుకోగానే, లిఏపీ39 వ్హ్ 1107లి నంబర్ గల టిప్పర్ లారీని లిఅంకిరెడ్డి గంగాధర్ రెడ్డిలి అనే డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా, రాంగ్ సైడ్‌లో నడిపి బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించబడ్డారు. చికిత్స పొందుతున్న సమయంలో నల్లమగారి బాల నాగయ్యలి మృతి చెందారు. మద్దూరి హుస్సైనయ్యకు రక్త గాయాలు అయ్యాయి.

కేసు నమోదు ఈ సంఘటనపై మృతుడు నల్లమగారి బాల నాగయ్య కుమార్తె నల్లమగారి నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దువ్వూరు పోలీస్ నందు కేసు నమోదు చేయడం జరిగింది..

# రుతుపవనాల.... దాగుడుమూత !!!

**రుతుపవనాల....**
**దాగుడుమూత !!!**
**మందగించిన ముందస్తు వర్షాలు!**
**అయోమయంలో రైతులు..!**
**ఈ మాసంలోనైనా గట్టి వానలు పడేనా..?**
**మొక్కజొన్న,పత్తి, రైతులు వర్షం కోసం ఎదురుచూపులు!!**



మైలవరం జూలై 12 పల్లె వెలుగు కార్తెలన్నీ పోయి, విత్తనాల ఏరువాక పోయి, మే జూన్ నెలల్లో దుక్కులు దున్ని విత్తనం వేయడానికి సన్నద్ధం చేసి వర్షాల కోసం ఎదురు చూసే పరిస్థితి. తడి లేని పొలాలు, పచ్చగడ్డి లేని గట్టు, మేత లేక బక్కచిక్కిన పశువులు. అన్నీ చినుకు కోసం చూస్తున్నాయి.సాగునే నమ్ముకున్న రైతుల్లో తీవ్ర నిరాశ నిస్పృహలు మొదలైంది. వర్షం ఎప్పుడొస్తుందో అంచనా వేయలేకపోతున్నారు వాతావరణ శాస్త్రజ్ఞులు. ఈ పాటికి 80శాతం కంది, పత్తి, జొన్న వేయాల్సిన పొలాలు వర్షపు చినుకు కోసం పరితపిస్తున్నాయి. విత్తిన విత్తనాలు ఇంకా మొలకెత్తడం లేదని, అదును దాటిపోతోందనే భయం పట్టుకుంది. తొలకరిలోనే వరుణుడు మొహం చాటేశాడు. ఫలితంగా కడప జిల్లాలో పంటల సాగు ఆశించినంత లేదు.జూలై 1 నుంచి 30 మధ్య సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. జూన్ నెలలో 55 శాతం మేర వర్షపాత లోటు నమోదైంది. జూన్ చివరి వారంలో చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలుమండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 20 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయి. కేవలం 10 మండలాల్లోనే సాధారణ వర్షపాతం నమోదైందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మొత్తంగా గత ఏడాది నైరుతి ప్రవేశించినప్పటి నుంచి అంటే జూన్ 1 నుంచి అవి నిష్క్రమించే సెప్టెంబరు 30 వరకు జిల్లాలో అధికంగా వర్షం కురిసింది. ఈ ఏడాది జూన్ మాసంలో 38 శాతం లోటు వర్షపాతం నమోదైంది. నిరుడు రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలం ముగిసే నాటికి అధిక వర్షపాతం నమోదు అయింది. కాగా ఈ ఏడాది రుతుపవనాలు అంచనాలకు ఏమాత్రం అందడం లేదు. దేశంలో నైరుతి రుతుపవనాలు ముందుగా ప్రవేశించాయి. వచ్చిన తర్వాత కూడా వేగంగా విస్తరించకుండా ఒకచోటే ఉండిపోయింది. పదిరోజుల పాటు వాటి కదలికల్లో ఏమాత్రం మార్పు కనిపించలేదు. ఆతర్వాత తిరిగి పుంజుకుని ఉత్తరాదికి వ్యాపించాయి. దీంతో మధ్య వాయువ్య భారతంలో కుంభవృష్టి వర్షాలు కురిశాయి. జూలై 8 నాటికి దేశంలోని వాయువ్య భారతానికి చేరుకోవాల్సివుండగా ముందుగానే ఆప్రాంతాలకు వర్షాలు విస్తరించాయి. అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో కుంభవృష్టి వర్షాలు పడగా, దక్షిణాదిన మాత్రం వర్షం ఛాయలే కనిపించలేదు. ప్రస్తుత రైతాంగమంతా జూలై మాసంపైనే ఆశలు పెట్టుకుంది. ఈ మాసంలోనైనా గట్టి వానలు పడితే పంటలపై ఆశలు చిగురిస్తాయి. జిల్లాలో ఇప్పటిదాకా పత్తి, ధనియాలు, వరి, కంది, జొన్న, మొక్కజొన్న, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం తదితర పంటల సాగు విస్తీర్ణం 5 శాతం కూడా దాటలేదు. సాధారణంగా సీజన్ ప్రారంభంలోనే (జూన్ మొదటి, రెండు వారాల్లోనే) వేరుశెనగ, పత్తి విత్తుతారు. కానీ, ఈసారి సీజన్ ప్రారంభంలో సమృద్ధిగా వర్షాలు పడకపోవడంతో వేరుశెనగ, పత్తి విత్తనాలు నాటేందుకు రైతులు మొగ్గు చూపలేదు. ఇప్పటిదాకా రాష్ట్రంలో కేవలం వేల ఎకరాల్లోనే వేరుశనగ, పత్తి విత్తనాలు నాటారు. మొక్కజొన్న పంట కూడా కేవలం 1000 ఎకరాలు వేశారు. వానాకాలంలో కనీసం 10, లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగు చేస్తారు. కానీ ఈసారి పరిస్థితులు తారుమారు య్యాయి. ఇతర పప్పు ధాన్యాలు, నూనె గింజలసాగు విస్తీర్ణం కూడా ఏమాత్రం ఆశాజనకంగా లేకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. వర్షాకాలంలో మైనస్ 40 శాతం వర్షపాతం లోటు నమోదైంది.సాధారణ వర్షపాతం 15 సెంటీమీటర్ల కు వ్యతిరేకంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 20 సెంటీమీటర్లుకాగా, మైనస్ 21.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని పేర్కొంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రుతుపవనాలు చురుగ్గా ఉన్నప్పటికీ రాయలసీమ వ్యాప్తంగా వర్షాలుతక్కువగానేఉన్నాయి. విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం లేకుండని దీని ప్రభావం తగ్గుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. మరో ఐదు రోజుల్లో రాయలసీమలో అల్పపీడనం లేదని, దీంతో వర్షాలు తగ్గాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతంతెలంగాణ, కోస్తాంధ్ర, రాయలసీమల్లో వర్షాలు తక్కువగా ఉన్నాయి. కోస్టల్ కర్ణాటక, కేరళలో పరిస్థితి భిన్నంగా ఉన్నాయి.ఇక్కడ ఎక్కువ వర్షాలు కురుస్తాయని, వారం రోజుల్లో రాయలసీమలో తెలంగాణ తుఫాను ఏర్పడుతుందని ఐఎండీ శాస్త్రవేత్తలు. జూలై రెండో వారంలో పొడి వాతావరణం కొనసాగుతుండటంతో రాయలసీమ జిల్లాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈసారి రుతుప వనాలు ముందుగా వచ్చినా లాభం లేదు.జమ్మలమడుగు, ముద్దనూరు, కొండాపురం, మైలవరం మండలాలు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, నంద్యాల, కర్నూల్ కొందరు రైతులువర్షాలపై ఆధారపడి తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఉమ్మడి కడప జిల్లాలో 4..44 లక్షల ఎకరాల్లో వేరుశెనగ సాగు చేసే వారు కానీ ఇప్పటికి యాభై వేల ఎకరాలలోకూడా వేరు శెనగ విత్తనం వేయలేదు. జొన్న, సజ్జ, మొక్కజొన్న, పత్తి, శనగ, కంది వంటి ఇతర ప్రధాన పంటలకు ఇదే పరిస్థితి ఉంది. అయితే ఈ ఖరీఫ్ పంట సాధారణంకంటే తక్కువగా ఉంది.

# రుద్రవరంలో ఘనంగా జగన్నాథ రథయాత్ర.



రుద్రవరం: పల్లె వెలుగు : శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం నుండి శనివారం జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. ఇస్కాన్ భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని హరే కృష్ణ మంత్రాలను జపిస్తూ గ్రామంలో భక్తి పారవశ్యాన్ని నింపారు. ఈ రథయాత్రలో అహోబిలం, ప్రొద్దుటూరు, నంద్యాల, మార్కాపురం, కర్నూలు తదితర ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలివచ్చారు. దేవస్థానం నుండి ప్రారంభమైన రథయాత్రను భక్తులు హరి నామ సంకీర్తనలతో రథాన్ని లాగుతూ బెస్త కాలనీ, అమ్మవారిశాల కూడలి, డొంక, పెద్దమ్మ స్వామి ఆలయం, పడమటి వీధి గుండా ముందుకు సాగించారు. ఈ సందర్భంగా అర్చకులు నిత్య తృప్త దాస్ రథయాత్ర విశిష్టతను భక్తులకు వివరించారు. రథయాత్ర ముగిసిన అనంతరం, వేణుగోపాలస్వామి దేవస్థానంలో జగన్నాథుని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు యాత్ర ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు, దేవాలయంలో భగవద్గీత బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం రుద్రవరంలో పండుగ వాతావరణం ఏర్పడింది.



# నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రతి శనివారం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ.



**అతివేగం అత్యంత ప్రమాదకరం.**
**ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి**
**సురక్షితంగా గమ్యం చేరండి.**

పల్లె వెలుగు నంద్యాల. ప్రతి శనివారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్న కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలతో నంద్యాల ,ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు డీఎస్పీ ల నాయకత్వంలో వారి వారి సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు విస్త్రృతంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ముఖ్యమైన చర్యలు :

1. సిరివెళ్ల సీఐ హైవేపై ప్రయాణించే వాహనదారులకు హెల్మెట్ ధరించడం యొక్క అవసరం, అలాగే ప్రయాణ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

2. ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై అహోబిలం బైపాస్ వద్ద ప్రయాణికులకు హెల్మెట్ అవసరం, రోడ్డు భద్రతా నియమాలు తదితర అంశాలపై సూచనలు అందించారు.

3. చాగలమర్రి ఎస్సై స్థానిక విద్యార్థులకు హెల్మెట్ ధరించడం, సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, అలాగే నిర్లక్ష్యంగా వాహనాలు నడిపినపుడు తీసుకునే చట్టపరమైన చర్యలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. 4. రుద్రవరం ఎస్సై గ్రామస్తులకు హైవేపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించడం యొక్క అవసరం, ట్రిపుల్ రైడింగ్ ప్రమాదకరం అనే విషయంపై అవగాహన కల్పించారు. 5 బండిఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఈర్నపాడు గ్రామం నందు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ క్రైమ్ నేరాలు,మహిళలు చిన్నపిల్లలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు.

6. కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని ఇన్స్పెక్టర్ హనుమంత నాయక్ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున్ రెడ్డి, రమణయ్య వారి సిబ్బందికి సహాయంతో వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు ,ఆటో డ్రైవర్లకు, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది. 7. ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మరియు వెలుగోడు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణ కేంద్రంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణ ,మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘన పై అవగాహనతో పాటు సైబర్ క్రైమ్, పోక్సో కేసులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మోటార్ వెహికల్స్ చట్టం (మోటార్ వెహికల్ చట్టం), మరియు ప్రయాణ సమయంలో పాటించవలసిన భద్రతా జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించబడింది. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయరాదని ప్రత్యేక హెచ్చరికలు జారీ చేయడం జరిగింది.



# విద్యుత్ స్తంభాలు ఎత్తుతుండగా గాయాలు.

రుద్రవరం పల్లె వెలుగు : విద్యుత్ స్తంభాలు ఎత్తుతుండగా మిషన్ తగులుకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్తుల వివరాల మేరకు శనివారం పెద్ద కంబలూరు మెట్ట సమీపంలో విద్యుత్ స్తంభాలు ఎత్తుతుండగా శిరివెళ్ల మండలం గోవింద పల్లె గ్రామానికి చెందిన రంగన్న అనే వ్యక్తికి స్తంభాలు ఎత్తే మిషన్ తగులుకొని తీవ్రంగా గాయపడ్డారన్నారు. దీంతో అతన్ని వెంటనే రుద్రవరం 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు.

# హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి.. రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు నూరి మన్సూర్ అలీ ఖాన్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో హజ్ యాత్ర–2026కు వెళ్లాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు నూరి మన్సూర్ అలీ ఖాన్ ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తిగల వారి పాస్‌పోర్ట్ 2026 డిసెంబర్ 31వరకు చెల్లుబాటు అవ్వాల్సి ఉంటుందన్నారు. యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను తమ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికునికి కూటమి ప్రభుత్వం రూ.1లక్ష ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఆసక్తిగల యాత్రికులు రాష్ట్రానికి కేటాయించిన పూర్తి కోటాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విలేఖర్ లపై దుర్భష లాడిన ఐకేపీ ఏపీఎం సూర్య ప్రకాష్

## శ్రీ నిధి వాయిదాల చెల్లింపులో గోలమాల్, పొదుపు వి వో ఎ చేతివాటం, లబో దిబో అంటున్న పొదుపు మహిళ సంఘం గ్రూప్ సభ్యులు, ఏం రాసుకుంటారో రాసుకోండి : ఏపీఎం సూర్య ప్రకాష్

హొళగుంద. పల్లె వెలుగు జులై 12 మహిళలు ఆత్మఅభిమానం తో పాటు ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యం తో ప్రభుత్వం పొదుపు మహిళా సంఘాలు ఏర్పాటు చేసింది. పది మంది తో ఓ సంఘం గా ఏర్పాటు చేసి లక్షల రూపాయలు తక్కువ వడ్డీ కి రుణాలు మంజూరు చేయడంతో పొదుపు మహిళలు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి సకాలంలో రుణాలు చెల్లించి కుటుంబాలను పోషించుకుంటున్నారు , అలాంటి కష్ట జీవుల డబ్బుల పై ఓ పొదుపు వివోఎ యానిమేటర్( విలేజ్ ఆర్గనైజర్ అస్టిటంట్) చేతి వాటం ప్రదర్శించింది. హొళగుంద గ్రామానికి చెందిన పొదుపు మహిళా సంఘం పారిజాతం అనే గ్రూప్ కు చెందిన వారి వద్ద నుండి స్థానిక వెలుగు కార్యాలయంలో రికవరీ చేసే ఓ విఓఏ మహిళా యానిమేటర్ శ్రీ నిధి వాయిదాలు చెల్లింపులో తన చేతి వాటం ప్రదర్శించి వాయిదాల గడువు తిరినా, అదనపు డబ్బులు తీసుకోని నకిలీ బిల్లు ఇచ్చి మోసం చేసినట్లు పొదుపు మహిళా సంఘ గ్రూప్స సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2023 సంవత్సరం లో పారిజాతం అనే పొదుపు మహిళా గ్రూప్ సభ్యులకు శ్రీ నిధి క్రింద 2 లక్షల రూపాయలు రుణాలు మంజూరు కాగా, అందులోని నలుగురు 50 వేలు చొప్పున రుణాలు తీసుకున్నారు. చంద్రమ్మ, వడ్డే పార్వతి తో పాటు మరో ఇద్దరు 18 వాయిదాలతో నెలకు 3 వేలు చొప్పున, నలుగురు 12 వేల రూపాయలు ప్రతి నెల చెల్లీస్తూ 2025 వ సంవత్సరం జూన్ వరకు చెల్లింపులు చేశారు. అయితే సదరు వి ఓ ఏ గత నెల మే వరకు బ్యాంకు ద్వారా వచ్చే డిజిటల్ బిల్లు లు గ్రూప్ సభ్యులకు ఇచ్చి, జూన్ నెలకు సంబంధించిన బ్యాంకు చెల్లింపులు బిల్లు మాత్రం నకిలీ మాన్యువల్ బిల్లు ( చేత్తో రాసిన బిల్లు) ఇవ్వడంతో అనుమానం వచ్చి విచారించగ అదనంగా ఓ వాయిదా బిల్లు 12000 రూపాయలు స్వాహా చేసినట్లు తెలియడంతో, విఓఏ తో వాగ్వవ్దం చేసినట్లు తెలిపారు. డబ్బులు ఇవ్వాలని, సదరు విఓఏ పై చర్యలు తీసుకోవాలని ఏపీఎం సూర్య ప్రకాష్ ద ృష్టికి తీసుకోవెళ్లిన పట్టించుకోలేదన్నారు.

**యానిమేటర్ విఓఏలు గా భార్యభర్తలకు ఉద్యోగాలు**

పొదుపు మహిళా సంఘాల నుండి రుణాలు వసూలు చేసే విఓఏ యానీమెటర్లుగా హొళగుందకు చెందిన భార్య భర్త సునీతా, నాగరాజు స్వామీలను ఎలా నియమిస్తారని పలువురు పొదుపు మహిళా సంఘం నాయకురాలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండలు ఉండడంతో నే వారిని కొనసాగిస్తున్నారని, వారు చేసే అవినీతి లో సైతం అధికారులకు ముడుపులు అందుతునట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. **అవినీతి పై వివరణ కోరిన విలేకర్లపై ఏపీఎం చిందులు** పొదుపు మహిళా సంఘం గ్రూప్ సభ్యులు వాయిదాల చెలింపు విషయం లో జరిగిన అవినీతి పై వివరణ కోరేందుకు వెళ్లిన విలేకర్ల పై ఐకేపీ ఏపీఎం సూర్య ప్రకాష్ చిందులు తొక్కారు, అవినీతి జరిగిన విషయం తనకు తెలుసు అని ,అన్యాయం జరిగిన వారు లిఖిత పూర్వకంగా ఇవ్వకుంటే నేను చర్యలు తీసుకోను అన్నారు. ఒకవేళ మీరు సాక్ష్యాలు తీసుకోని, వ్రాత పూర్వకంగా వ్రాసి ఇస్తే నేను చర్యలు తీసుకుంటా లేదంటే మీ పేపర్ లలో ఏం రాసుకుంటారో రాసుకోండి, మీలాంటి విలేకర్లను ఎంతో మంది ని చూశా, భయపడను అంటూ చిందులు తొక్కారు. విలేకర్లపై చిందులు తొక్కుతూ, దురుసేలాడిన ఏపీఎం పై చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. ప్రజల పట్ల పోరాడే జర్నలిస్టుల పై ఇలాంటి చర్యలు పాల్పడటం విచారకరం అన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకోవెలతామన్నారు. ఈ విషయం పై ఏపీఎం సూర్య ప్రకాష్ ను వివరణ కోరగా ఏదో ధ్యాసలో తెలయక అన్నాను, మీరు కుడా చూసి చూడనట్లు పోవాలంటూ తెలిపారు



# చంద్రన్న బీమా మాటలు విన్నాం, రూపాయి కూడా రాలేదు


## ఓటు కోసం హామీలు అధికారంలోకి వచ్చాక మాట మార్పులు కూటమి ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 12 ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర బీసీ విభాగ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి , పట్టణ అధ్యక్షుడు కామర్తి నాగేశప్ప గారు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు %ం% మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కదాన్ని కూడా అమలు చేయలేకపోవడం గణనీయమైన వైఫల్యమని విమర్శించారు. చంద్రన్న బీమా విషయంలో ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని నేతలు తెలిపారు. సహజ మరణానికి ?5 లక్షలు, ప్రమాద మరణానికి ?10 లక్షలు అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా వేలాది మరణాలు జరిగినా ఒక్కరికి కూడా ఆ బీమా అందలేదని తీవ్రంగా తప్పుబట్టారు. అంతేకాదు, సచివాలయ వెబ్‌సైట్‌లో కూడా పెళ్లి కానుక, చంద్రన్న బీమాలకు సంబంధించి దరఖాస్తు చేసుకునే ఆప్షన్ లేదని వారు వెల్లడించారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, నిరుద్యోగ భ ృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి హక్కులను పూర్తిగా విస్మరించిందని తెలిపారు. అదే విధంగా, 18 ఏళ్ల పైబడిన మహిళలకు నెలకు ?1500 చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఆ లబ్ధి అందలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ ప్రచారం చేసినప్పటికీ, బస్సుల్లో టికెట్ ధరలు లేకుండా వసూలు చేస్తుందన్ని ప్రజలతో మోసంగా అభివరి?ంచారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేనేత కార్మికులకు సంవత్సరానికి ?24,000 మంజూరయ్యేవి. కానీ ప్రస్తుతం ఆ పథకం పూర్తిగా ఆగిపోయి చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని నేతలు పేర్కొన్నారు. అంతేగాక, పెళ్లి కానుకల కోసం పేద ప్రజలు ఎంతో ఆసగా ఎదురు చూస్తున్నా, ఇప్పటివరకు ఒక్కరికి కూడా సహాయం అందలేదని చెప్పారు. ఇది ప్రజల ఆకాంక్షలపై పూర్తిగా నీళ్లు చల్లే చర్యగా అభివరి?ంచారు. ఈ హామీలు అన్నీ ప్రచారపరంగా వినిపించినప్పటికీ, అమలులో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. టీడీపీ నేతలు అధికారంలోకి వచ్చాక ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారికి ఓటు వేయడం ద్వారా మోసపోయామని ప్రజలు ఇప్పుడు గ్రహిస్తున్నారని నాయకులు వివరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో అమలైన అమ్మఒడి, వసతి దీవెన, రైతు భరోసా, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలను కాపాడలేకపోయిన కూటమి ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ డిమాండ్ చేశారు వెంటనే పెళ్లి కానుక, చంద్రన్న బీమా వంటి హామీలను అమలు చేయాలని, ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని ప్రభుత్వం ఆన్‌లైన్ వేదికగా అందుబాటులో ఉంచి తక్షణమే లబ్ది అందించాలన్నారు. మహిళలు, యువత, విద్యార్థులు, పేద ప్రజలు ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బజారి రెడ్డి ,33వ వార్డు ఇంచార్జ్ వడ్డే వీరేష్ ,కడిమెట్ల నాగార్జున రెడ్డి ,31వ వార్డు యువ నాయకులు వివేక్ గారు తదితరులు పాల్గొన్నారు




## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన లతా రెడ్డి కి 29వ వార్డు మహిళలు ఘనంగా సన్మానించారు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 12 వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన లతా రెడ్డి కి వారి నివాసంలో 29 వ వార్డు మహిళలు గాయత్రి, శ్వేత, గీత, వర్మమహి ఘనంగా సన్మానించారు. లతా రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ ,రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ సహకారంతో ఈ పదవి దక్కాయని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



# పార్టీ గెలుపే దశగా పనిచేస్తా

## వైసిపి జిల్లా ఉపాధ్యక్షులను వై. ప్రదీప్ రెడ్డి ని మండల ఎస్ఎస్ఎల్ నాయకులు బొగ్గుల అర్లప్ప

పెద్దకడబూరు పల్లె వెలుగు జులై 12 పెద్దకడబూరు మండల ఎస్సీ సెల్ నాయకులు బొగ్గుల అర్లప్ప వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డిని స్థానిక ఎమ్మిగనూరులో స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల ఎస్సీ సెల్ నాయకులు బొగ్గుల అర్లప్ప తెలియజేస్తూ నన్ను గుర్తించి మండల ఎస్ఎస్ఎల్ పదవిని అప్పగించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మంత్రాలయం శాసనసభ్యులు వై.బాలనాగిరెడ్డికి వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఆర్. పురుషోత్తం రెడ్డికి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డికి, మంత్రాలయం తాలూకా బూత్ లెవెల్ విభాగం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డికి అలాగే నా పదవికి సహాయ సహకారాలు అందించిన ప్రతి మండల నాయకులకు, నియోజకవర్గ నాయకులకు, పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాకు ఈ పదవి పై నమ్మకముంచి ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి నా వంతు సహాయ సహకారాలు అందించి గెలుపే దిశగా ముందుకు తీసుకెళ్లానని వైసీపీ ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముక్కన్న, ప్రసాదు,ఏసన్న,జాంబన్న, బొగ్గుల యువరాజ్,లోకయ్య, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ సిపి నేత,సమీప బంధువు వైయస్సార్ సిపీ నేత ఇరగం రెడ్డి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన రెడ్యం సోదరులు.



దువ్వూరు జులై 12 పల్లె వెలుగు దువ్వూరు మండలం, చిన్నసింగన పల్లెగ్రామానికి చెందిన వైయస్సార్ సిపీ దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి సోదరుడు వైయస్సార్ సిపి నేత ఇరగంరెడ్డి రామకృష్ణా?రెడ్డి కర్నూలులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకొని స్వగ్రామం చిన్న శింగనపల్లెలోని వారి స్వగృహానికి రావడం జరిగింది. వైయస్సార్ సిపి నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం%ళీ% వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం%ళీ% చంద్రశేఖర్ రెడ్డిలు శనివారం ఇరగం రెడ్డి రామకృష్ణా?రెడ్డి పరామర్శించి, జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రామకృష్ణా?రెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్యం%ళీ% సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి, వైసీపీ నేతలు నారుపల్లె సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలు.




నంద్యాల ప్రతినిధి:: జులై:: 12 (పల్లె వెలుగు) నంద్యాల నారాయణ జూనియర్ కళాశాల 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల పట్టణం,లోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వేడుకల్లో నారాయణ విద్యా సంస్థల కోర్ డీన్ పి.లింగేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పి. లింగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలపై శ్రద్ధ చూపి చక్కని ప్రతిభను కనబరుస్తున్నారని కొనియాడారు. జేఈఈ అడ్వాన్స్ , జేఈఈ మెయిన్స్, ఈఏపీసెట్, ఐపీఈ పరీక్షలలో సత్తా చాటి నంద్యాల కీర్తిని రాష్ట్రస్థాయిలో నిలుపుతున్నారని కొనియాడారు. అలాగే సాంస్కృతిక, క్రీడా రంగంలో చక్కని ప్రతిభను కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు మెమెంటోలను ఇచ్చి అభినందించారు. విద్యార్థిని, విద్యార్థులకు ఇంటర్ తర్వాత జరగబోయే కాంపిటీటివ్ ఎగ్జామ్స్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ వాటికి నారాయణ విద్యా సంస్థలు ఎలాంటి ప్రణాళికలతో పనిచేస్తుందో వివరించారు. ఈ కార్యక్రమం లో డీన్ వెంకటేశ్వర్లు, డి.జి.ఎం గోవర్ధన్ రెడ్డి, ఎంజీఎం (అసిస్టెంట్ జనరల్ మేనేజర్) అంజన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ క్రిష్ణా? రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ యస్.టి విభాగం అధ్యక్షులుగా మాజీ కౌన్సిలర్ ఎరుకల కృష్ణ

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు జులై 12 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్.టి విభాగ అధ్యక్షులుగా ఎరుకల క్రిష్? ని పార్టీ నియమించింది. ఈ నియామకాన్ని కేంద్ర పార్టీ కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఎరుకల క్రిష్? మాట్లాడుతూ ఈ బాధ్యత అప్పగించిన ఎమ్మిగనూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక కి పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ కి మరియు రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**భూపాలపల్లి జూలై 12 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ రవీంద్రా నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు.డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ ని భూపాలపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి కలిశారు.డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ ని సన్మానించినారు.రాష్ట్రంలో ఉన్న హెల్త్ అసిస్టెంట్ అందరినీ మరియు ఫార్మసిస్టులను ల్యాబ్ టెక్నీషియన్లను రెగ్యులర్ అయిన వారందరినీ సర్వీస్ రెగ్యులరైజేషన్ గురించి మరియు.కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని సకాలంలో జీతాలు ఇవ్వాలని వారిని కోరి మెమోరండం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి,టీఎన్జీవో,జిల్లా కార్యదర్శి దశరధ.రామారావు,మురళీధర్ రెడ్డి టి.సత్యనారాయణ,శ్రీదేవి,జమాలుద్దీన్,హెల్త్ అసిస్టెంట్లు కాపర్తి రాజు,పరమేశ్వర్,గోపి,సుధీర్,సతీష్,వేణు,ల్యాబ్ టెక్నీషియన్ రజిత పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయండి



**నారాయణఖేడ్ జులై/12/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ లోని సంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది అనంతరం సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ ఆనంద్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ప్రజల కొరకు నిరంతరం పనిచేస్తుందని చెప్పేసి కష్టజీవుల కోసం పార్టీ పనిచేస్తుందని ఆయన కొనియాడారు నారాయణఖేడ్ లోని పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతను ఆదుకోవాలని వలసలు ఆపాలని మన పక్కనుంచే ప్రవహిస్తున్న మాంజీర జలాలు సాగుకు సాగుకు అందించాలని అనేక బీడీ భూములను వేల ఎకరాల బీడు భూములను భాగ భూములుగా మార్చి రైతుల్ని ఆదుకోవాలని నారాయణఖేడ్ లోని అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నందున ఈ పరిస్థితి నెలకొంది అన్నారు భవిష్యత్తులోనైనా నారాయణఖేడ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్దిష్టమైన నిర?యంతో ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి అభివృద్ధి పథంలో నడపాలని డిమాండ్ చేశారు అనేక అంశాల పైన ఈ జిల్లా మహాసభ లో చర్చించడానికి దోహదపడుతుందన్నారు మహాసభ విజయవంతం కోసం కార్మికులు కష్టజీవులు ప్రజలందరూ ఆదరించి మహాసభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చిరంజీవి. అశోక్ అశోక్ ఇసాక్ రాము దత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆశ వర్కర్ లేక గర్భవతులు డెలివరీ సమయంలో ఎవరికి ఫోన్ చేయాలి

### ప్రైవేట్ హాస్పిటల్ కి గర్భవతులకు దారి

### ఆరోగ్యశాఖ కమిషనర్ ను కలిసిన కందనాతి చంద్రశేఖర్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 12** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం లో కందనాతి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ బిజీ కేసన్న రాష్ట్ర ఆరోగ్య శాఖ ను కమిషనర్ వీర ఫౌండేన్ విజయవాడలో కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిశారు ఈ మాట్లాడుతూ కందనాతి గ్రామంలో 3, వేలు జనాభా కలిగిన గ్రామ ఆశ వర్కర్ లేకపోవడం గ్రామానికి నాయకులకు సిగ్గుచేటు ప్రజలకు సరైన వైద్యం ఎక్కడ చూపించు కోవాలో ప్రజలకు అర్థం కావడం లేదు పీహెచ్ సెంటర్ ఇంతవరకు ఆశ వర్కర్ లేకపోవడంలో లీస్ట్ పంపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు లీస్ట్ పంపలేని ఎడ ల మా గ్రామ వైద్యం కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి 8 కిలోమీటర్లు రావాలని వారు తెలిపారు వివిధ కమిషనర్ కలిసిన పనులు జరగడం లేదని వారు తెలిపారు



# తెలంగాణ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42%రిజర్వేషన్ ఆర్డినెన్స్ మార్గంలో.మంత్రివర్గ నిర?యం చారిత్రాత్మకం ...**

**బీసీ వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి**

**ఒక బీసీ బిడ్డగా.కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నందుకు గర్వగా ఉందన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.**

**ధన్యవాదాలు తెలిపిన టేకుమట్ల కాంగ్రెస్ నేతలు ..**



**భూపాలపల్లి జూలై 12 పల్లె వెలుగు ప్రతినిధి:** రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర?యించింది.ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం 2018ను సవరించి ఆర్డినెన్స్ తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లు వర్తింపచేస్తారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా నిర?యం తీసుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులకు మరీ ముఖ్యంగా భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం,నిర్వహించి. అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకోవడం జరిగిందని సతీష్ గౌడ్ తెలియజేశారు.రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం. ఈ సందరరేలో ఇంత గొప్ప పార్టీలో ఒక బీసీ నాయకుడుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని సతీష్ గౌడ్ తెలిపారు.గత అసెంబ్లీ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి,అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు,ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.విద్యా, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా,ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 13 మంది మరణించిన కుటుంబాలకు ఉద్యోగం కల్పించాలని

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె, రామకృష్ణకి వినతి,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 12** ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తూ 13 మంది మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించే విధంగా చొరవ చూపాలని పత్తికొండ కు వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష? కి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(%ూా×ుఖజ%) నాయకులు వినతి పత్రం ఇవ్వడంతో, రామకృష? స్పందించి ఫోన్ ద్వారా మున్సిపల్ కమిషనర్ కు మరియు జిల్లా కలెక్టర్ తో మాట్లాడం జరిగింది,కలెక్టర్ వివరణ ఇస్తూ ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో పనిచేయడానికి 48 కార్మికులను కొత్తవారిని తీసుకోవాలని అందులో ప్రథమంగా 13 మంది తీసుకుంటామని చెప్పడంతో మున్సిపల్ వర్కర్స్ యూనియన్(%ూా×ుఖజ%) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రామకృష? కి ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని కలిసిన ఏపీ నాయకులు



**హైదరాబాద్ జులై 12 పల్లె వెలుగు ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష? జిల్లా శ్రీకాకుళం గ్రామానికి చెందిన ముదిరాజ్ నాయకులు నాగేశ్వర్ రావు ముదిరాజ్ ఆధ్వర్యంలో నడికట్ల అర్జున్ రావు ముదిరాజ్,పోల వేణుగోపాల్ రావు ముదిరాజ్,తుంగల సాయిబాబు ముదిరాజ్,మత్తి అర్జున్ రావు ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని కలిసి శాలువా తో సత్కరించారు.రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులస్థుల సంక్షేమ కార్యక్రమాల గురించి తెలుసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

## స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్..!!

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు..

### - ఆర్డినెన్స్ తీసుక రావాలని కేబినెట్ నిర?యం

### - స్థానిక సంస్థల్లో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం




**పల్లె వెలుగు న్యూస్:-** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకు రావాలని రాష్ట్ర కేబినెట్ నిర?యించడంతో స్థానిక సంస్థల ఎన్ని కలకు లైన్ క్లియర్ అయినట్లయ్యింది. ఈ ఆర్డినెన్స్‌పై ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెలాఖరు లోగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఎన్ని కలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల సందరరేగా బీసీ కులగణన చేపట్టి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణలో జాప్యం అవుతున్నది. కులగుణన చేపట్టి ఆయా కులాల లెక్క తేల్చిన ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేషన్ కమిషన్‌ను నియ మించింది. ఆ కమిషన్ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వుషన్ కల్పించాలని నిర?యించి మార్చిలో అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలకు ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు మరొక బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం పొందారు. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అది ఆలస్యం అయ్యే సూచనలు ఉండడంతో 2018 పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 285 (ఏ)ను సవరించాలని నిర?యించింది. అలాగే ఎంపీటీసీలు, సర్పంచ్ స్థానాలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ చైర్మన్ స్థానాలకు రాష్ట్ర యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. గవర్నర్ ఆమోదం తెలిపితే ప్రభుత్వం ఈ రిజర్వేషన్లకు సంబంధించి జీవోను జారీ చేయనున్నది. ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరు కూడా కోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు ముందస్తుగా కోర్టులో కేవియట్ దాఖలు చేయాలని నిర?యించింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి జూలై 12 పల్లె వెలుగు ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయమని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని స్వాగతిస్తూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కలిసి, మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మీడియాతో మాట్లాడారు.సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర మీదకు తీసుకోవచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలోప పట్టణ అధ్యక్షుడు దేవన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిప్పాల రాజేందర్,అప్పం కిషన్,బుర్ర కొమురయ్య,దాట్ల శ్రీను,కురిమిళ్ళ శ్రీను,రమణాచారి కోమల స్వామి,కేతిరి సుభాష్,పద్మ,చల్లూరు సమ్మయ్య కడారి మాలతి,మాజీ కౌన్సిలర్లు, బిసి సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాని పరామర్శ...

### సింగల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్

**వెల్దండ జులై 12 (పల్లె వెలుగు దినపత్రిక)** మండల కేంద్రానికి చెందిన ఎండి ఆసిఫ్ అనారోగ్యతో మృతి చెందాడు. శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.... ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, ఎండి రషీద్, మారేపల్లి శ్రీను, బడక రామకృష?, రమేష్, రేవెల్లి రాజు, దాసరి మహేష్, గంగపు అంజి, శివ, భరత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది



## నిజామాబాద్ హైవేపై సెల్ ఫోన్ లోడ్ లారీలో భారీ చోరీ

నిజామాబాద్ జాతీయ రహదారిపై ఈ రోజు తెల్లవారుజామున భారీ చోరీ జరిగింది. విశ్రాంతి కోసం జాతీయ రహదారి పక్కన ఆపిన లారీలో నుంచి సెల్ ఫోన్ డబ్బాలను దొంగలు ఎత్తుకెళ్లారు. లారీ డ్రైవర్ ఫిర్యాదుతో నిజామాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెల్ ఫోన్ల లోడ్ తో హైదరాబాద్ కు బయలుదేరిన లారీ డ్రైవర్ తెల్లవారుజామున హైవే పక్కన విశ్రాంతి కోసం లారీని ఆపాడు.

కాసేపు నిద్రించాక తిరిగి ప్రయాణం ప్రారంభించే ముందు లారీలోని సరుకును పరిశీలించగా.. సెల్ ఫోన్లతో నిండిన డబ్బాలు అన్నీ కనిపించలేదు. దీంతో బాధితుడు నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. చోరీకి గురైన సెల్ ఫోన్ల విలువ మార్కెట్లో సుమారు రూ.10 లక్షలకు పైగా ఉంటుందని డ్రైవర్ పోలీసులకు తెలియజేశాడు.

# సమయపాలన లేని వృత్తి జర్నలిజం

## ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారా సమాజ సేవ ఎమ్మెల్యే బొండా ఉమా జర్నలిస్టుల కుటుంబాల నుంచి భారీ స్పందన.

**విజయవాడ, చీఫ్ బ్యూరో జూలై 12:పల్లె వెలుగు** సమయపాలన లేని వ ృత్తి జర్నలిజం అని, నిద్రాహారాలు మానేసి ప్రజాసేవలో నిమగ్నమైన జర్నలిస్టులు ఆరోగ్యాన్నీ కాపాడుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రెస్ క్లబ్లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోండా ఉమ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఎన్నో హాస్పిటల్స్ ఉన్నప్పటికీ బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ కి ఒక ప్రత్యేకత ఉందన్నారు. కోట్లాది రూపాయల విలువైన పరికరాలు ఉన్న ఈ హాస్పటల్లో ఆదాయ అర్జన లో కాకుండా సామాజిక సేవలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. గతంలో క్యాన్సర్ మహమ్మారి కారణంగా ఎన్నో మరణాలు సంభవించేవన్నారు ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ కి ఎన్నో రకాల టెస్టులు, ఔషధాలు వచ్చాయని తెలిపారు. శరీరంలో వచ్చే లక్షణాలను బట్టి ఏ అవయవంలో అసాధారణ రీతిలోలో లక్షణం కనిపిస్తుందో దానిని నిర్ధారించడం జరుగుతుందన్నారు. మిగతా హాస్పిటల్ కన్నా బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సేవా తత్పరత చాటుకుంటుందన్నారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా ఇప్పుడు ప్రెస్ క్లబ్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరగడం సంతోషకరమన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 140 రకాల వ్యాధులకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు సెంట్రల్ నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఉన్న ద ృష్ట్యా దాని అభివ ృద్ధికి సహకరిస్తామని తెలిపారు.



బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రవణ కుమారి మాట్లాడుతూ లైఫ్ స్టైల్ కు అనుగుణముగా రోజు రోజుకి క్యాన్సర్ వ్యాధి పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ క్యాన్సర్ నిర్ధారణ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రాథమికంగానే రోగ నిర్ధారణ జరిగితే క్యాన్సర్ ను నియంత్రించవచ్చని ఆమె తెలిపారు. పాఠశాలలో, కాలేజీలో విద్యాపరంగా క్యాన్సర్ వ్యాధి గురించి అవగాహన కల్పించేలా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ శిబిరంలో మమోగ్రాఫ్, గరాశేయ స్కానింగ్ , పాప్సియర్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఊపిరితిత్తుల ఎక్స్ రే పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, యూనియన్ సీనియర్ నాయకులు, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు చందు జనార్ధన్ ,ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా ర వి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు ,సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు,బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు డాక్టర్ రవి కుమార్,డాక్టర్ సులోచన రాణి,డాక్టర్ సిమ్రాన్,మీడియా మేనేజర్ పార్ధసారథి,క ృష?ప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు శిబిరంలో విశేషంగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని వివిధ పరీక్షలు చేయించుకున్నారు.

# మళ్ళీ అధికారం మనదే జగనన్న 2.0 ను చూస్తారు



## చంద్రబాబు అబద్ధపు హామీలతో గద్దెనెక్కారు కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె జులై 12 పల్లె వెలుగు** చంద్రబాబు అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు ఆయనను గద్దెనెక్కించారాని అయితే ఏడాది కాలంలోనే చంద్రబాబు ఇచ్చినవి మోసపు హామీలని ప్రజలు గుర్తించి ప్రభుత్వాన్ని ఛీ. కొడుతున్నారని కనుక రానున్న రోజుల్లో వైసిపి తిరిగి అధికారం చేపట్టేందుకు కార్యకర్తలు అంతా సమిష్టిగా పనిచేయాలని బనగానపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు . శనివారము పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, పార్టీ పరిశీలకు రాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నాయకులు చల్లా విగ్నేష్ రెడ్డి, కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని తిరుపాల్రెడ్డి, యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన జడ్పిటిసి ఎంపిటిసి మరియు గ్రామ సర్పంచులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు.



**చంద్రబాబు చెప్పినవన్నీ సూపర్ సిక్స్ మోసాలు కాటసాని ఓబుల్ రెడ్డి** అధికారం చేపట్టే ముందు ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చెప్పిన సూపర్ సిక్స్ మోసాలు నమ్మి ప్రజలు మోసపోయారని ఏడాది పాలన కాలంలోనే తాము ఏమి కోల్పోయాము ఎలా మోసపోయేమో అని ప్రజలు చింతిస్తున్నారని రాబోయే రోజుల్లో మనమందరం కష్టపడి తిరిగి వైసీపీని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉన్నదని యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి అన్నారు

**సమిష్టిగా కష్టపడి వైసీపీని అధికారంలోకి తెచ్చుకోవాలి కాటసాని రామిరెడ్డి** కార్యకర్తలంతా పార్టీ కోసం సమిష్టిగా పనిచేసి వైసీపీని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉన్నదని ప్రజలే మనకు గుర్తు చేస్తున్నారని కాబట్టి మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆశయం మేరకు మనమంతా పార్టీ కోసం శ్రమించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఈ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఇంత పెద్ద ఎత్తున అందరూ తరలి రావడము సంతోషించదగ్గ విషయం అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మానవతావాది, చంద్రబాబు మోసకారి అని రామిరెడ్డి అన్నారు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మానవతావాదని పేద ప్రజల కోసం సంక్షేమాన్ని అమలు చేసి రాష్ట్ర ప్రజల హ ృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అయితే చంద్రబాబు ప్రజలను మోసం చేయడమే ఒక అవకాశం గా పెట్టుకున్నారని రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో కేవలం రెండు ఎకరాల భూమి ఉన్న చంద్రబాబు ఈరోజు వేల కోట్ల రూపాయలకు అధిపతి అయ్యారని ఇదంతా ప్రజలను మోసం చేసి సంపాదించిన ధనమేనని ఇప్పుడు కూడా అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ప్రజలను నిలువునా మోసం చేస్తున్నాడని ఈ పాలనను చూసి ప్రజలు చీకుడుతున్నారని అన్నారు.కనుక మనమందరము పార్టీ బలోపేతానికి క ృషిచేసి మళ్లీ అధికారంలోకి తీసుకొని రావలసిన అవసరం ఉన్నదని, మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయినప్పుడు ఆయనలో కార్యకర్తల కోసం పాటుపడే 2.0 జగన్ను చూస్తారని రామిరెడ్డి అన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన రావుల రవిచందర్ రెడ్డి



**కేసముద్రం, జులై 12(పల్లె వెలుగు** ఇటీవల ప్రమాదవశాత్తు కాలి గాయంతో శస్త్ర చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు రావుల రవిచందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. హైదరాబాద్ అజిత్ నగర్ లోని ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి స్వగ ృహంలో కలిసిన రవి చందర్ రెడ్డి కాలికాయం నుండి ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రవిచందర్ రెడ్డితో పాటు నాయకులు ఉమా మహేశ్వర రావు, ఏకాంబరం తదితరులు రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించారు.

## పేర్ని నాని వ్యాఖ్యల ద్వారా అది మరోసారి స్పష్టమయింది: బోడె ప్రసాద్

పల్నాడు జిల్లా పర్యటనలో వైసీపీ కార్యకర్త రప్పా రప్పా అనే ప్లకార్డు పట్టుకుంటే... మీడియా సమక్షంలో దాన్ని జగన్ సమర్థించారంటే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు.

## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన తరుణ్ నాయక్.

### బిఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చే లక్ష్యంతో కెటిఆర్ సేన బలోపేతానికి కృషి.

**కేసముద్రం, జులై 12(పల్లె వెలుగు):** బిఆర్ఎస్ ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా కెటిఆర్ సేనను బలోపేతం చేయడం జరుగుతోందని, ఈ దిశగా కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మోంగని మనోహర్ ని శనివారం మహబూబాబాద్ జిల్లా కేటీఆర్ సేన అధ్యక్షుడు వాంకుడోత్ తరుణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మోంగని మనోహర్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మార్గదర్శకాలతో కష్టపడి పని చేసి మళ్లీ కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యం కావాలని సూచించారు. పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే యువతకు ఎల్లప్పుడూ తన సంపూర? సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. తరుణ్ నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం నిత్యం పనిచేసే యువతకు అవకాశం కల్పించి గెలిపించాలని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడిని కోరారు.



## శవాలు మారిన ఘటనలో బిగ్ ట్విస్ట్



**వరంగల్ జులై 12 పల్లె వెలుగు ప్రతినిధి:** ఎంజీఎం ఆసుపత్రిలో బ్రతికున్న వ్యక్తి చనిపోయాడంటూ నిన్న ఓ గుర్తుతెలియని మ ృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఇచ్చి పంపిన ఘటనలో బిగ్ ట్విస్ట్ నెలకొంది.బ్రతికున్న వ్యక్తిని ఎంజీఎం ఆసుపత్రిలో సిబ్బంది తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులకు చనిపోయాడని చెప్పడంతో ఈ గందరగోల పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం కుమారస్వామి ఎంజీఎంలో చికిత్స పొందుతున్నాడు.ఎంజీఎంలో చికిత్స సరిగా జరగదు అనుకుంటే కనీసం పేషెంట్ ఎవరు బ్రతికి ఉన్నారు ఎవరు చనిపోయారు అనేది కూడా చూడకుండా తప్పుడు సమాచారం ఇచ్చి గందరగోళ పరిస్థితికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అందరూ అంటున్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం:



**కల్వకుర్తి జులై 12 పల్లెవెలుగు దినపత్రిక** ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి శివయ్య గారు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు గారి ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న గారు మ ృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు గారు,పోతరపల్లి క ృష?య్య, మెంట బీరప్ప, తుప్పల రాములు,మెంట వెంకటయ్య, మెంట మల్లేష్,శ్రీనివాసులు,నాగేంద్రం, మొకురాల పరుషరాములు,బాలస్వామి, జంగయ్య, సాయిలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణం కోసం సిమెంట్ బస్తాలు

### జెడ్ పి టి సి ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి జులై 12 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి రామక ృషా?పురం గ్రామం లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణం అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన మరల మహేష్ తండ్రి పేరు సత్యనారాయణ. ఇంటి ఫినిషింగ్ కోసం సిమెంట్లిఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీచైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పిటిసి వెంకటేష్ అన్నగారు తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ , ఇప్పించడం జరిగిందిలి నిరుపేద కుటుంబానికి చెందిన మరల మహేష్ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ అన్నగారి కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట రెడ్డి గారు మాజీ మండల్ కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఎలమందరెడ్డి చిట్టిల యాదయ్య గ్రామ అధ్యక్షుడు యాదయ్య మాజీ వార్డ్ నెంబర్ భ కి మహేష్ ప్రమోద్ జంగయ్య రామచంద్రయ్య విజయ్ ఈ కార్యక్రమంలో లి తదితరులు పాల్గొన్నారు

## చుక్క రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని' పరామర్శించి ఆర్థిక సాయం1,00,000 లక్ష రూపాయలు అందజేసిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు



**ములుగు జిల్లా ప్రతినిధి జులై 12 ( పల్లె వెలుగు న్యూస్ )** ములుగు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగులి నియోజకవర్గ ఇంచార్జ్, బడే నాగజ్యోతి ,మాజీ రెడ్కో చైర్మన్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి .. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి గారు, ఏటూరు నాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ గారు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఎండి ఖాజా పాషా గారు, తాడూరి రఘు, ఈసం రామ్మూర్తి, మాధరి రామయ్య, కుమ్మరి చంద్రబాబు , జాడి బోజారావు, గండేపల్లి నర్సయ్య, కాళ్ల రామక ృష?, ఎర్రల సారయ్య, నాగసాగర్, ఎండి ఖలీల్, ఎండి ముస్తఫా, కావిలాల పోశయ్య, దేపాక శ్రీరామ్, వావిలాల ముత్తయ్య, భాస రవి, బిక్షపతి, చిన్నిక ృష?, గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, గోవిందరావుపేట ఎంపీపీ మాజీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## జమ్మూకశ్మీర్ లో లోయలో పడ్డ పర్యాటకుల వాహనం.. ఐదుగురు మృతి

జమ్మూకశ్మీర్ లోని రాంబన్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పర్యాటకులతో వెళుతున్న ఓ వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. దీంతో వాహనంలోని ఐదుగురు పర్యాటకులు మరణించారు. రాంబన్ జిల్లాలోని సేనాబతి వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లోయలో పడిన పర్యాటకుల వాహనం టాటా సుమో నుజ్జునుజ్జుగా మారింది. తీవ్ర గాయాలతో నలుగురు పర్యాటకులు అక్కడికక్కడే చనిపోయారని, ఆసుపత్రికి తరలిస్తుండగా మరో పర్యాటకుడు చనిపోయాడని అధికారులు తెలిపారు.

# జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయి

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ వీడియో కానారేన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఏలూరు,చీఫ్ బ్యూరో జూలై , 12 పల్లె వెలుగు : జిల్లాలలో ఎరువులకు ఎటువంటి కొరతా లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయశాఖాధికార్లను ఆదేశించారు. రాష్ట్రంలో ఎరువుల అందుబాటు, పంటల భీమా, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయశాఖాధికార్లతో ఆదివారం రాష్ట్ర సెక్రటేరియట్ నుండి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా వీడియో కానారేన్స్ అనంతరం జిల్లాలో వ్యవసాయాధికార్లతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షిస్తూ జిల్లాలో రైతాంగానికి సాగుకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎవ్వరూ అధైర్యపడవద్దని, అనవసరమైన ప్రచారాలు నమ్మవద్దాయి రైతులకు తెలపాలన్నారు. జిల్లాలో ఎరువులను పక్క జిల్లాలకు తరలించే వారిపై, అధిక ధరలకు అమ్మే వారిపై, బ్లాక్ మార్కెట్ తరలించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎరువుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ పై వ్యవసాయాధికారులు ముఖ్యంగా జిల్లా, రాష్ట్ర సరిహద్దుల వద్ద పటిష్టమైన నిఘా పెట్టాలన్నారు. .యూరియా నిల్వలు జిల్లాలో మే నెల నుండే సిద్ధంగా ఉంచామని, జిల్లాకు చేరిన ఎరువులలో 50 శాతం ప్రభుత్వం ద్వారా అంటే ప్రభుత్వానికి చెందిన సొసైటీల ద్వారా మిగిలిన 50 శాతం ప్రైవేటు డీలర్ల ద్వారా పంపిణీ చేయుటకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . జిల్లాలోని డీలర్లు ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్చేసినా, అధిక ధరలకు అమ్మినా ఆక్రమంగా తరలించినా, వారి యొక్క లైసెన్సును రద్దుచేసి వారిపై ఎరువులనియంత్రణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పంటల బీమాపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ఎరువులను 117 సొసైటీల ద్వారా 10 డి సి ఎం ఎస్ ల ద్వారా పంపిణీ చేయడం..జరుగుతున్నదని . ఎక్కడైనా సొసైటీ లేనిచోట్ల అవసరమైతే ఆర్ఎస్కే ద్వారా మరియు ఎస్.పి.ఓల ద్వారా పంపిణీచేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. . ఎరువుల పంపిణీని ఆధార్ అనుసంధానం ద్వారా ఈ పాసు ద్వారాపారదర్శకంగా పంపిణీ చేయాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా మాట్లాడుతూ జిల్లాలో యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు మరియు ఏడీఏలు వారి వారి మండలాల్లోనే ఎరువులు అవసరాలను గుర్తించి ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు.



# అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం- ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## ఆళ్లగడ్డ అభివృద్ధికి 16 కోట్లతో పనులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్ళగడ్డ, జూలై 12 : రాష్ట్రాభివ ృద్ధి తోపాటు సంక్షేమ పథకాలు అమచెయ్యలంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు కే సాధ్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని గాయత్రి నగరం లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కర పత్రాలను ఆందజేశారు. గాయత్రి నగర్ లో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ రాష్ట్ర మంతటా ఒక పండగ వాతావరణం నెలకొందన్నారు. సంక్షేమం తోపాటు అభివ ృద్ధి పనులు కూడా గ్రామాల్లో సరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఆళ్లగడ్డ లో కొన్న చోట్ల రోడ్డ పనులు జరుగుతున్నాయని ఇంకా 16 కోట్ల రూపాయలతో అభివ ృద్ధి పనులు చేస్తామని తెలిపారు. వైసిపి నాయకుల మాదిరిగా కల్లబొల్లి మాటలు చెప్పమని చేసే పనులు మాత్రమే చెబుతామన్నారు. నంద్యాలలో జరిగిన ఐఏబి సమావేశంలో రైతులు పాల్గొని వారి సమస్యలను డైరెక్ట్ గా అధికారులతో ఎమ్మెల్యేలతో సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో ఎవరైనా రైతులు మాట్లాడితే వారిపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టించే వారన్నారు. మా ప్రభుత్వం అలా కాదని ప్రజలందరికీ అందుబాటులో ఉండే ప్రభుత్వమని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జయప్ప,టిడిపి నాయకులు చింతకుంట జాఫర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, చిన్న భోధనం రమణారెడ్డి, శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమాభిమానులు కాలనీవాసులు,పాల్గొన్నారు.



# శ్రీ కామేశ్వరి అమ్మవారికి మహిళలు ఆషాఢసారె సమర్పణ



మహానంది జూలై 12 (పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలు ఆషాఢసారె,ను సమర్పించినారు.నంద్యాల జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకురాలు మునగనూరు శ్రీలక్ష్మి,యాడికి శ్రీదేవి,నాగ శైలజల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ఆషాఢసారె,ను సమర్పించినారు.ముందుగా మహిళలంతా కోలాటాలు,న ృత్యాలు చేస్తూ అమ్మవారి నామస్మరణలు చేస్తూ రాగా ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికారు.అనంతరం స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు, పసుపు కుంకుమ,సౌభాగ్య ద్రవ్యాలను ఇచ్చి మహిళలంతా వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీరాముని పాదతాకిడితో అహల్యకు శాపవిముక్తి

మంత్రాలయం జూల్12 (పల్లె వెలుగు ప్రతినిధి) పురాణాల్లో ఇంద్రుడు స్వర్గంలో నివసించే ప్రస్తావన ఉంది. స్వర్గానికి అధిపతి అయిన ఇంద్రుడు రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమ, ఘ ృతాచి వంటి వేలాది అప్సరసలతో నివసిస్తున్నాడని చెబుతారు. ఇంద్రుడు ఎక్కువగా ఇంద్ర భోగములలో మునిగి ఉంటాడని చూపబడింది. దీనికి సంబంధించిన ఒక కథ ఉంది. దీనిని బ్రహ్మవైవర్త పురాణం, పద్మ పురాణాలలో ప్రస్తావించారు. పద్మపురాణం ప్రకారం ఇంద్రుని శరీరంపై ఉండే వెయ్యి కళ్ళు గౌతమ రుషి శాపం వల్ల వచ్చాయని, అయితే మొదట్లో అవి కళ్ళు కావు, వెయ్యి యోనిలు. తరువాత అవి కళ్ళుగా మారాయని చెబుతారు. దీని వెనుక ఉన్న కథ గురించి తెలుసుకుందాం. వెయ్యి కళ్ళ వెనుక ఉన్న పురాణ కథ ఏమిటంటే ఈపౌరాణిక కథ బ్రహ్మ వైవర్త పురాణం, పద్మ పురాణం రెండింటిలోనూ ప్రస్తావించబడింది. అహల్య గౌతమఎలీలీషి భార్య. ఆమెకు శాశ్వతంగా యవ్వనంగా ఉండే వరం లభించింది. ఆమె అత్యంత సౌందర్యవతి. ఒకసారి ఇంద్రుడు భూమిపై పర్యటనకు బయలుదేరినప్పుడు. అతను గౌతమ గుడిసె వెలుపల ఉన్న ఒక అందమైన స్త్రీని చూసి ఆమె పట్ల ఆకర్షితుడయ్యాడు. తరువాత ఆమె గౌతమ ఎలీలీషి భార్య అని అతనికి తెలిసింది, అయినప్పటికీ ఇంద్రుడు అహల్య దేవి వైపు ఆకర్షితుడు అయ్యాడు. అహల్య కోసం అతను ఒక ప్రణాళిక వేశాడు. చంద్రుని సహాయంతో వాతావరణాన్ని ఉదయంలా కనిపించేలా చేశాడు. చంద్రుడు కోడిగామారి కోడికూత కూశాడు. గౌతమ ఎలీలీషి సూర్యోదయం సమయంలో పూజ కోసం బయటకు వెళ్లేవాడు. కోడి కూత విన్న గౌతమ ఎలీలీషి ఉదయం అయిందని భావించి తన గుడిసే నుంచి నదివైపు బయలుదేరాడు. గౌతమఎలీలీషి తన గుడిసె నుంచి బయటకు వెళ్ళిన వెంటనే ఇంద్రదేవుడు గౌతమఎలీలీషిగా మారి మారువేషంలో అహల్య దేవిని ప్రేమకోసం ఆశించాడు. ఇంద్రుడికి గౌతమరుషి శాపం ఇంతలో నదివద్దకు చేరుకున్న గౌతమరుషి నదిని చూశాడు. ఇంకా సూర్యోదయం కాలేదని. రాత్రి ఉందని భావించాడు. తాను పొరపాటు పడ్డట్లు భావించి గౌతమరుషి తన గుడిసెకు తిరిగి వచ్చాడు. అక్కడ అహల్య, ఇంద్రుడు కలిసి ఉండడం చూశాడు. అప్పుడు ఆగ్రహంతో తన భార్య అయిన అహల్యాదేవిని రాయిగా మారమని శపించాడు. ఆతర్వాత గౌతమరుషి తనదివ్య ద ృష్టితో ఇంద్రుడి పన్నిన ఉపాయం అని తెలుసుకున్నాడు. దీంతో ఇంద్రుడిని కూడా శపించాడు. ఏయోని కోసం ధర్మాన్ని వదిలి భ్రష్టుడవైపోయావో ఆయోని నీశరీరంపై కనిపించాలని, వెయ్యి యోనిలతో శరీరం నిండి పోవాలని శపించాడు. సూర్య భగవానుని గురించి ఇంద్రుడు తపస్సు గౌతమమహర్షి తాను చేసిన తప్పుని క్షమించమని ఇంద్రుడు కోరాడు. అయితే గౌతమఎలీలీషి అతడిని క్షమించలేదు. దీంతో ఇంద్రుడు తనశాపం నివారణ కోసం సూర్యభగవానుడినికై తపస్సు చేశాడు. తనను శాపం నుంచి విముక్తి చేయాలని. అయితే సూర్యుడు గౌతమరుషి ఇచ్చిన శాపాన్ని నేను నివారించలేను. కానీ శరీరం మీద ఉన్న యోనిని కళ్ళుగా మార్చగలనని సూర్యదేవుడు చెప్పాడు. ఆ తరువాత ఇంద్రుని శరీరంలోని యోనులు కళ్ళుగా మార్చాడు. అహల్య దేవికి శాపం నుంచి విముక్తి గౌతమరుషి జరిగిన దానిలో అహల్యదేవి తప్పు లేదని అర్థం చేసుకున్నాడు. అయితే తన శాపాన్ని తిరిగి తీసుకోలేక పోయాడు. అయితే రాయి అయిన అహల్యకు శాపం నుంచి విముక్తి స్వయంగా విషు?వు ద్వారా లభిస్తుందని గౌతమి రుషి అహల్య దేవికి వరమిచ్చాడు. కాలక్రమంలో శ్రీరాముడి పాదాలు రాయిని తాకగా అహల్యంగా మారి శాపం నుంచి విముక్తి పొందింది..

# మద్యం దుకాణాలనుతనిఖీ చేసిన : ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్



ఆళ్ళగడ్డ, ప్రతినిధిజులై 12పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం లోని పలు మద్యం దుకాణాలను ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ క్రిషా?పురం లోని మద్యం దుకాణం లోని మద్యం బాటిళ్లను వాటి లేబిల్ లను పరిశీలించారు. ఈ సందరేగా సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం విక్రయించాలన్నారు. బిల్డు షాపులు పెడితే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. అలాగే ప్రభుత్వ నిర?యించిన రేట్ల కంటే అధికంగా అమ్మినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్సైజ్ ఎస్ఐ చంద్రవతి ఎక్సైజ్ సిబ్బందిపాల్గొన్నారు.

# వైయస్సార్ సిపి నేత,సమీప బంధువు వైయస్సార్ సిపీ నేత ఇరగం రెడ్డి రామక ృషా?రెడ్డిని పరామర్శించిన రెడ్య సోదరులు.



దువ్వూరు జూలై 12 పల్లె వెలుగు దువ్వూరు మండలం, చిన్నశింగన పల్లెగ్రామానికి చెందిన వైయస్సార్ సిపీ దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి సోదరుడు వైయస్సార్ సిపి నేత ఇరగంరెడ్డి రామక ృషా?రెడ్డి కర్నూలులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకొని స్వగ్రామం చిన్న శింగనపల్లెలోని వారి స్వగ ృహానికి రావడం జరిగింది. వైయస్సార్ సిపి నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్య%శీ% చంద్రశేఖర్ రెడ్డిలు శనివారం ఇరగం రెడ్డి రామక ృషా?రెడ్డి పరామర్శించి, జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రామక ృషా?రెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్య%శీ% సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి, వైసీపీ నేతలు నారుపల్లె సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సేవలో జడ్జి పూజలు..



మహానంది జూలై 12 (పల్లె వెలుగు – మహానంది పుణ్యక్షేత్రంలో ఆళ్లగడ్డ తాలూకా,నంద్యాల ఇంచార్జి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ భాస్కర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఈయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు అభిషేకం,కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.దర్శనం అనంతరం టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేద పండితులు రవిశంకర్ అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మనకు మోసపోవడానికి అవకాశాలు ఎక్కువ?

మంత్రాలయం జూలై12 (పల్లె వెలుగు ప్రతినిధి) కళ్ళు మోసం అందమైన ద ృశ్యాలు, డబ్బు, భౌతిక సంపదలు మనల్ని ఆకర్షిస్తాయి. కానీ అవి నిజమైన ఆనందాన్ని ఇవ్వవు.

చెవుల మోసం మధురమైన మాటలు, ప్రశంసలు వినడానికి ఇష్టపడతాం. కానీ, అవి కపటం కావచ్చు. ముక్కు మోసం, సువాసనలు, పరిమళ ద్రవ్యాలు మనల్ని ఆకర్షిస్తాయి. కానీ, అవి ఆరోగ్యానికి హాని కలిగించ వచ్చు. నాలుక మోసం రుచికరమైన ఆహారం తినాలనే కోరికవల్ల మోటాపనం, ఆరోగ్య సమస్యలు వస్తాయి. చర్మం మోసం,శారీరక సుఖాల వెనుక పరుగెత్తడం వల్ల ఆధ్యాత్మిక అభివ ృద్ధి కుంటు పడుతుంది. ఇంద్రియాలను జయించడం ఎలా? ఆదిశంకరాచార్యులు వివేకచూడామణిలో ఇంద్రియాలను నియంత్రించ డానికి మార్గాలు సూచించారు. వివేకం నిజమైనది, అనాసక్తిని గుర్తించడం. వైరాగ్యం. ప్రపంచ సుఖాలపై ఆసక్తి తగ్గించుకోవడం.ధ్యానం: మనస్సును శాంతపరచు కోవడం. సత్సంగం. జ్ఞానం ఇచ్చే సాధువుల సహవాసం. ముగింపు ఆది శంకర ఆచార్యులు చెప్పినట్లు, ఇంద్రియాలు మనల్ని మోసం చేయవచ్చు. కానీ, వివేకంతో వాటిని నియంత్రించుకుంటే, మనం జీవితంలో నిజమైన శాంతిని, ఆనందాన్ని పొందవచ్చు. ప్రక ృతిలోని జంతువులు తమ ఇంద్రియాలకు బానిసలై కానీ, మనిషి తన బుద్ధిని ఉపయోగించి, ఇంద్రియాలను అధిగమించి, ఉన్నత జీవితం గడపాలి. ఇంద్రియాలను జయించిన వాడే నిజమైన విజేత. ఈసందేశాన్ని ఆది శంకరాచార్యుల గ్రంథం మనకు అందిస్తోంది.

# 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారి మహిళా రెస్క్యూ బ ృందం

136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణిలో పలువురు మహిళలు తొలి మహిళా రెస్క్యూ బ ృందంగా శిక్షణ పొందారు. సింగరేణిలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సేవలు అందించేలా ఈ మహిళలు సన్నద్ధమయ్యారు. బొగ్గు బావిలోకి నీరు వచ్చినా, విషవాయువు వ్యాపించినా, లేదా ఇతర విపత్కర పరిస్థితులు తలెత్తినా వీరు సేవలు అందించనున్నారు. 13 మంది యువతులకు సింగరేణి యాజమాన్యం శిక్షణ ఇచ్చింది. వీరు 14 రోజుల పాటు కఠోర శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం సింగరేణి సీఎండీ వారికి ధ ృవీకరణ పత్రాలను అందజేశారు.

# హిందూ మతంలో శంఖానికి ప్రాముఖ్యత ఉంది.

మంత్రాలయం జూలై12 (పల్లె వెలుగు ప్రతినిధి) సనాతన హిందూధర్మంలో మత విశ్వాసం ప్రకారం. సముద్ర మథనం సమయంలో సంపద, విలువైన వస్తువులు, దేవతలతో పాటు శంఖం కూడా కనిపించింది. హిందూ మతంలో అన్ని రకాల శివలింగాలు, శాలిగ్రామాలను ఎలా పూజిస్తారో, అదే విధంగా వివిధ రకాల శంఖాలను పూజలో ఉపయోగిస్తారు. కొన్ని శంఖాలను ఊదడానికి, కొన్ని శంఖాలను పూజ, దర్శనానికి మాత్రమే మంగళ కరమైనవిగా భావిస్తారు. సనాతన సంప్రదాయంలో శుభప్రదానికి చిహ్నంగా పరిగణించబడే శంఖంలోని రకాలు, దాని మతపరమైన, జ్యోతిషశాస్త్ర ప్రాముఖ్యత గురించి వివరంగా తెలుసు కుందాం. శంఖంలో ఎన్ని రకాలు ఉన్నాయంటే? సనాతన సంప్రదాయంలో శంఖాలలో వివిధ రకాలు ఉన్నాయి. అయితే వీటిలో 10 రకాల శంఖాలు చాలా పవిత్రమైనవిగా పరిగణించ బడుతున్నాయి. వీటిలో కామధేను శంఖం, గణేష శంఖం, అన్నపూర? శంఖం, మోతీ శంఖం, విషు? శంఖం, ఐరావత శంఖం, పౌండ్ర శంఖం, మణిపుష్ప శంఖం, దేవదత శంఖం, దక్షిణావర్తి శంఖం ఉన్నాయి. ఈశంఖు స్థాపనలు ఉన్నవారి ఇంట్లో ఎల్లప్పుడూ సుఖసంతోషాలు, సంపదలు, సౌభాగ్యాలు ఉంటాయని విశ్వాసం. శంఖాన్ని పూజించడం ద్వారా అద ృష్టం మెరుగుపడుతుంది హిందూ మత విశ్వాసం ప్రకారం. అన్నిశంఖాలకు దాని స్వంత ప్రాముఖ్యత. అన్ని శంఖాలు కొన్ని శుభ ఫలితాలను అందిస్తాయి, అయితే విషు?శంఖం, మోతి శంఖం, దక్షిణావర్తి శంఖాలను ఇంట్లో ఉంచి వాటిని పూజించడం వల్ల వ్యక్తికి శుభం కలుగుతుంది. జీవితంలో దేనికీ లోటు లేదు. శంఖాన్ని పూజించడం, ఊదడంవల్ల కలిగే ప్రయోజనాలు. హిందూమతంలో శంఖం లక్ష్మీదేవికి సోదరునిగా పరిగణించబడుతుంది. శంఖాన్ని పూజించే ఇంట్లో సంపదలకు అధిదేవత అయిన లక్ష్మీ దేవి ఎల్లప్పుడూ నివసిస్తుంది.హిందూవిశ్వాసం ప్రకారం, ఏదైనా శుభకార్యాన్ని ప్రారంభించేటప్పుడు శంఖాన్ని ఊదడం వలన ఎటువంటి ఆటంకాలు లేకుండా సమయానికి పూర్తిఅవుతుంది. ప్రతిరోజూ పూజలో శంఖాన్ని ఊదడం వల్ల ఆఇంటిలోని ప్రతికూలశక్తి అంతా పోయి, అక్కడ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలు నెలకొంటాయని నమ్ముతారు.

# రైతుల దగ్గర కొనుగోలు చేసిన జొన్నలకు వారి అకౌంట్లో డబ్బులు పడేలా చూడాలి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ


### తెలుగు గంగ కేసి కెనాల్ కు శనివారం అర్ధరాత్రి నీటిని విడుదల చేస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 12 పల్లె వెలుగు** తెలుగంగ కేసీ కెనాల్కు శనివారం అర్ధరాత్రి నీటిని విడుదల చేస్తున్నట్లు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు శనివారం రాత్రి 12 గంటలకు కేసీ కెనాల్ మరియు తెలుగు గంగ కాలువకు నీటిని విడుదల చేస్తున్నట్టు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ రైతుల సమస్యల గురించి. చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని గత ఏడాది రైతులకు నీరు అందక చాలా ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు అలా కాకుండా ప్రతి ఒక్క రైతుకు నీరు అందాలని ఎమ్మెల్యే అధికారులకు తెలియజేశారు. రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన జొన్నలకు డబ్బులు పడేలాగా చూడాలని ముఖ్యమంత్రి శ్రీశైలం కు వచ్చినప్పుడు సంబంధిత మంత్రితో మాట్లాడడం జరిగిందని మళ్లీ ఈరోజు కూడా ఈ సమావేశంలో తెలియజేయడం జరుగుతుందని. రైతులు ఎవరు ఇబ్బంది పడకుండా త్వరగా వారి అకౌంట్లో డబ్బులు వేసే లాగా చూడాలని. కలెక్టర్ కు తెలిపినఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కేసీ కెనాల్ పై ఆళ్లగడ్డ పట్టణంలోని శిల్పా వెంచర్ నిర్మించిన వారిపై. కేసీ కెనాల్ అధికారులు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశామన్నారు . పలుమార్లుశిల్పా వెంచర్ పై అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు శిల్పా వెంచర్లో మోసపోయి ఇల్లు కట్టుకున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని అలాగే శిల్పా వెంచర్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కలెక్టర్ కు తెలిపారు.




ఆళ్లగడ్డ తాలూకా లోని అగ్రికల్చర్ మరియు కేసీ కెనాల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోను రైతులందరికీ ఏ పంట వేస్తే గిట్టుబాటు ధర వస్తుందో అని ఆ పంటలేవేసేలాగా చూసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# భగవంతుణి? అర్చించడానికి - నిజమైన అష్టదళ పుష్పాలు!!!




అహింస ప్రథమం పుష్పం! పుష్పం ఇంద్రియ నిగ్రహః !! సర్వ భూత దయా పుష్పం !

క్షమా పుష్పం విశేషతః !! జ్ఞాన పుష్పం తప: పుష్పం ! శాంతి పుష్పం తథైవ చ !!

సత్యం అష్ట విధం పుష్పో: ! విషో? హెూ ప్రీతి కరం భవేత్ !! అహింసా పుష్పం: ఏ ప్రాణికీ మానసికంగా బాధ కలిగించకుండా ఉండటమేదేవునికి సమర్పించే ప్రథమ పుష్పం.ఇంద్రియ నిగ్రహం:చేతులు, కాళ్లు మొదలైన కర్మేంద్రియాలు లను అదుపులో ఉంచుకోవడమే దేవుని అందించాల్సిన రెండో పుష్పం.దయ కష్టాల్లో, బాధలో ఉన్నవారిబాధను తొలగించడానికి చేసేదే దయ.....ఇది దేవునికి అర్పించే మూడో పుష్పం.క్షమ ఎవరైనా మనకి అపకారం చేసినా,ఓర్పుతో సహించడమే క్షమ....ఇది దేవునికి సమర్పించే నాలుగవ పుష్పం.ధ్యానం:ఇష్ట దైవాన్ని నిరంతరం మనసులో తలచుకుంటూ ఆయన మీదే మనసు లగ్నం చేయడం....ఇది దేవుని అందించే ఐదో పుష్పం.తపస్సు మానసిక ( మనస్సు),వాచిక (మాట),కాయక( శరీరం)లకు నియమాలు ఉండం తపస్సు.....ఇది దేవునికిచ్చే ఆరవ పుష్పంజ్ఞానం:పరమాత్మ గురించి సరైన తెలివితో ఉండడమే జ్ఞానం....ఇది దేవుని అర్చించాల్సిన ఏడవ పుష్పం.సత్యం ఇతరుల కు బాధ కలుగకుండా నిజాన్ని చెప్పడమే సత్యం.... ఇది దేవునికి అలంకరించాల్సిన ఎనిమిదవ పుష్పం

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

### అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీకానున్న ముఖ్యమంత్రి
### రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై వారితో చర్చించనున్న సీఎం
### మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్ లో పాల్గొననున్న సీఎం

**అమరావతి,చీఫ్ బ్యూరో జూలై 12పల్లె వెలుగు** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష?వ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష?వ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా



మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కానారేన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 12(పల్లె వెలుగు )** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (12.07.2025) శ్రీమతి సంధ్యాత్రివేణి మరియు వారి బ ృందం, ఎన్.టి.ఆర్. జిల్లా వారిచే గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శక్తి సహిత గణపతి, ముదాకరాత్త మోదకం, కైలాసగిరిలోన, శంకరం శివశంకరం, నమ:శివాయా నటేశ్వరాయ, శంభో... శివశంభో, పాహి పాహి గజననా తదితర గీతాలను రేణుశ్రీ, జ్ఞాన, లాస్యప్రియ, నందిని, గోపి, సంధ్యాత్రివేణి తదితరులు ఆలాపించనున్నారు.

**ఈ కార్యక్రమానికి మ ృదంగ సహకారాన్ని జగన్మోహిని అందించనున్నారు.** కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# విమానం వాష్ రూంలో దమ్ముకొట్టిన జంట... 17 గంటల పాటు ప్రయాణికులకు అగచాట్లు!

### మెక్సికో నుంచి యూకే వెళుతున్న విమానం
### విమానం బాత్రూం నుంచి సిగరెట్ పొగ
### విమానాన్ని దారి మళ్లించిన పైలెట్లు

మెక్సికోలోని కాంకన్ నుంచి లండన్లోని గాట్విక్ విమానాశ్రయానికి వెళుతున్న టీయూఐ ఎయిర్వేస్ విమానంలో జరిగిన ఒక అసాధారణ సంఘటనలో, ఒక జంట విమాన బాత్రూంలో ధూమపానం చేస్తూ పట్టుబడడంతో ప్రయాణికులు 17 గంటలకు పైగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఘటన జులై 8న సంభవించింది. ఇది విమానంలోని వందలాది మంది ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. విమాన భద్రతా నిబంధనల ఉల్లంఘనకు ఒక ఉదాహరణగా నిలిచింది. విమానం కాంకన్ నుంచి లండన్ గాట్విక్కు బయలుదేరిన కొద్ది సమయంలోనే, బాత్రూంలో పొగ తాగుతున్నట్టు విమాన సిబ్బంది గుర్తించారు. విమానంలో స్మోకింగ్ కఠినంగా నిషేధించబడిన విషయం అందరికీ తెలిసిందే. సిబ్బంది వెంటనే పరిశీలన చేపట్టగా, ఒక జంట సిగరెట్లు తాగుతూ ఉన్నట్లు తేలింది. ఈ జంట విమాన భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమే కాక, ఇతర ప్రయాణికుల భద్రతకు కూడా ముప్పు కలిగించారు. కెప్టెన్ వెంటనే ఈ జంటను హెచ్చరించి, ధూమపానం కొనసాగితే విమానాన్ని మళ్లించాల్సి వస్తుందని ప్రకటించారు. అయినప్పటికీ, ఆ జంట హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో, విమానాన్ని అత్యవసరంగా దారి మళ్లించాల్సి వచ్చింది. భద్రతా కారణాల రీత్యా, విమానం అమెరికాలోని మైనేలోని బాంగోర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాత్రి 9:30 గంటల సమయంలో ల్యాండ్ అయింది. ఆ జంటను విమానం నుంచి దించివేసి, స్థానిక అధికారులకు అప్పగించారు. అయితే, ఆ విమాన సిబ్బంది విధులు చట్టపరమైన పని గంటలను మించిపోవడంతో, వారు ఆ విమానాన్ని తిరిగి తీసుకెళ్లే వీల్లేకపోయింది. దీంతో, యూకే నుంచి ఒక రిలీఫ్ సిబ్బందిని బాంగోర్కు పంపాల్సి వచ్చింది. ఇది మరింత ఆలస్యానికి కారణమైంది. ప్రయాణికులు బాంగోర్ విమానాశ్రయంలోని సైనిక ఎయిర్బేస్ విభాగంలో ఒక ఇరుకైన లాంజ్లో 17 గంటలకు పైగా గడపవలసి వచ్చింది. ఈ పరిస్థితిని బ్రిటిష్ ప్రయాణికుడు టెర్రీ లారెన్స్ (66) "యుద్ధజోన్"గా వరి?ంచాడు. చూస్తుంటే ఇది మిలిటరీ ఎయిర్ పోర్ట్ లా ఉందని, ప్రయాణికులకు క్యాంప్ బెడ్లు, కొద్దిపాటి ఆహారం మాత్రమే అందించారని వెల్లడించాడు. ఇది తమకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించిందని వాపోయాడు. చివరకు, జులై 9న స్థానిక సమయం మధ్యాహ్నం 3 గంటలకు విమానం గాట్విక్కు బయలుదేరి సురక్షితంగా చేరుకుంది. ఈ ఘటనలో ఆ జంటపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. టీయూఐ ఎయిర్వేస్ ఈ ఘటనపై క్షమాపణలు చెప్పి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ ఘటన విమాన ప్రయాణ నిబంధనలను కఠినంగా పాటించాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేసింది.

# బీసీ రిజర్వేషన్ల అంశం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై పాయల్ శంకర్ విమర్శలు

బీసీ రిజర్వేషన్లకు మతపరమైన అంశాన్ని జోడించారని, మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగం, సుప్రీంకోర్టు అంగీకరించవని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చూస్తుంటే బీసీలను మోసం చేస్తున్నదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్డినెన్సు తీసుకురాకుండానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసినట్లు ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఇచ్చిన మాట మీద నిలబడలేదని ఆయన మండిపడ్డారు. శాసనసభ సమావేశాలను ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్లను ఏ విధంగా అమలు చేస్తారో చర్చించాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా, బీసీలకు అన్యాయం జరగకుండా ఇచ్చిన మాటకు కట్టుబడాలని ఆయన సూచించారు.

# బస్సు నడిపిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి!

తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్వయంగా బస్సు నడిపారు. ఈరోజు నల్గొండ బస్ స్టేషన్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి 40 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి స్వయంగా బస్సు నడిపి అందరిలో ఉత్సాహం నింపారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డ్రైవర్ సీటులో కూర్చొని కొంత దూరం బస్సు నడపగా, మంత్రి పొన్నం ప్రభాకర్, వేముల వీరేశం, మరికొందరు నాయకులు అందులో ప్రయాణించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బస్సు నడుపుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

# కోల్ కతా ఐఐఎం అత్యాచారం వ్యవహారంలో కొత్త ట్విస్ట్!

కోల్ కతాలోని ప్రఖ్యాత ఐఐఎం బాయ్స్ హాస్టల్ లో ఓ విద్యార్థి తనపై అత్యాచారం చేశాడంటూ ఓ విద్యార్థిని సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. తాను మానసిక సమస్యలతో బాధపడుతున్నానని, దాంతో ఆ విద్యార్థి కౌన్సెలింగ్ ఇస్తానని హాస్టల్ కు పిలిచి తనకు మత్తుమందు కలిపిన కూల్ డ్రింక్ ఇచ్చాని ఆ అమ్మాయి తెలిపింది. తాను స్ప ృహ కోల్పోగా, తనపై అత్యాచారం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ వ్యవహారం ఆసక్తికర మలుపు తిరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) కలకత్తా విద్యార్థినిపై అత్యాచారం జరిగిందన్న వార్తలను ఆమె తండ్రి ఖండించారు. తన కుమార్తె ఆటో-రిక్షాలో నుంచి పడిపోయిందని, అపస్మారక స్థితిలోకి వెళ్ళిందని ఆయన తెలిపారు. శుక్రవారం రాత్రి 9:34 గంటలకు తనకు ఫోన్ వచ్చిందని, తన కుమార్తెను పోలీసులు రక్షించి ఎస్ఎస్కేఎం ఆసుపత్రిలోని న్యూరాలజీ విభాగానికి తరలించారని ఆయన పేర్కొన్నారు. తన కుమార్తెపై ఎటువంటి లైంగిక దాడి జరగలేదని, ఆమెను హింసించలేదని లేదా దురుసుగా ప్రవర్తించలేదని తండ్రి పేర్కొన్నారు. పోలీసు స్టేషన్లో ఫిర్యాదులో భాగంగా తన కుమార్తె ఏదో వ్రాయమని అడిగారని, దాంతో ఆమె ఆ పత్రంలో వివిధ అంశాలను రాసిందని ఆయన వెల్లడించారు. ఆమె చెప్పిన ప్రకారం ఓ వ్యక్తిని అరెస్ట్ చేశామని పోలీసులు చెప్పారని ఆయన పేర్కొన్నారు. అయితే, తాను తన కుమార్తెతో మాట్లాడానని, తనపై ఎలాంటి అత్యాచారం జరగలేదని ఆమె తనతో చెప్పిందని ఆయన వివరించారు. పోలీసులు చెప్పినట్టే ఫిర్యాదు పత్రంలో రాశానని పేర్కొందని కూడా ఆయన వెల్లడించారు.




# రాధికా యాదవ్ హత్య.. నన్ను ఉరితీయండంటూ తండ్రి పశ్చాత్తాపం!

హర్యానా రాష్ట్ర స్థాయి టెన్నిస్ క్రీడాకారిణి రాధికా యాదవ్?ను హత్య చేసిన తండ్రి దీపక్ యాదవ్ పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. రాధిక హత్య కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆవేశంలో హత్య చేసిన దీపక్ ఇప్పుడు కుమిలిపోతున్నాడని అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ మేరకు దీపక్ సోదరుడు విజయ్ మీడియాతో మాట్లాడుతూ, "హత్య చేయడం చాలా పెద్ద తప్పిదం. దీపక్ను పోలీస్ స్టేషన్కు తీసుకు వెళ్లినప్పుడు నేను వెంట ఉన్నాను. ఆ సమయంలో అతడు పశ్చాత్తాపంతో ఉన్నాడు. నన్ను ఉరితీసే విధంగా ఎఫ్ఐఆర్ రాయండని కూడా పోలీసులకు చెప్పాడు. ఆడపిల్లను చంపేశానని రోదించాడు" అని వెల్లడించాడు. ప్రస్తుతం దీపక్ రెండు వారాల జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నాడు. రాధికను తండ్రి దీపక్ హత్య చేయడానికి గల కారణాలు తెలియరాలేదు. తన సంపాదనపై ఆధారపడి బతుకుతున్నారంటూ కుమార్తె అవహేళన చేయడంతో తండ్రి హత్య చేసినట్లుగా మొదట వార్తలు వచ్చాయి.

# ఉప్పాల హారికపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: యాంకర్ శ్యామల

### రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందన్న శ్యామల
### జిల్లా ప్రథమ పౌరురాలిపై దాడి ఆందోళనకరమని వెల్లడి
### మనం అటవిక రాజ్యంలో ఉన్నామా అంటూ ట్వీట్

క ృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల పేర్కొన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని చెప్పేందుకు ఈ ఘటన ఒక ఉదాహరణ అని విమర్శించారు. గంటన్నర సేపు మీటింగ్కు హాజరుకాకుండా అడ్డుకున్నారని, రోడ్డుపై కారును ఆపేసి అద్దాలను పగలగొట్టారని శ్యామల ఆరోపించారు. ఒక జిల్లా ప్రథమ పౌరురాలిగా ఉన్న హారికపై ఈ దారుణ చర్య జరిగడం ఆందోళనకరమని తెలిపారు. "ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామా... లేక ఆటవిక రాజ్యంలో ఉన్నామా...! ఒక బీసీ మహిళపై చేసినటువంటి ఈ దాడిని కచ్చితంగా గుర్తు పెట్టుకుంటాం. గంటన్నర సేపు మీటింగ్ కి రానివ్వకుండా, రోడ్డుమీద ఆపేసి, కారు అద్దాలు పగలగొట్టి, ఒక జిల్లా ప్రథమ పౌరురాలు అయిన జడ్పీ చైర్ పర్సన్ పై మీరు ఇంత దారుణంగా ప్రవర్తిస్తే ఇంక సామాన్య మహిళల పరిస్థితి ఏంటి...? రాష్ట్రంలో, జిల్లాల్లో మహిళల పట్ల మీ ప్రభుత్వ తీరు మరొకసారి మీరు నిరూపించుకున్నారు. మహిళలంటే మీకు గౌరవం లేదు, మహిళలను మీరు ఎంత చులకనగా చూస్తున్నారో అన్నదానికి ఇదే ఒక ఉదాహరణ. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ గారూ... మీ పాలనలో మహిళల పట్ల మీరు ప్రవర్తించే తీరు న భూతో న భవిష్యత్" అంటూ శ్యామల ట్వీట్ చేశారు.

# అధ్యాపకుడి వేధింపులు... పెట్రోల్ పోసి నిప్పంటించుకున్న విద్యార్థిని

ఒడిశాలోని బాలాసోర్లోని ఒక కళాశాలలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడనే ఆరోపణలతో ఓ అధ్యాపకుడిపై ఫిర్యాదు చేసిన విద్యార్థిని, వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో ఆమె 95 శాతం కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెను కాపాడబోయిన మరో విద్యార్థికి కూడా 70 శాతం కాలిన గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆ అధ్యాపకుడిని అరెస్టు చేశారు. ఉన్నత విద్యాశాఖ కళాశాల ప్రిన్సిపల్ను సస్పెండ్ చేసింది. ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యబన్షి సూరజ్ హామీ ఇచ్చారు. ఫకీర్ మోహన్ కళాశాలలో చదువుతున్న బాధిత విద్యార్థిని జులై 1న కళాశాల అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేసింది. తన విభాగాధిపతి సమీర్ కుమార్ తనను వేధిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. వారం రోజుల్లో అతనిపై చర్యలు తీసుకుంటామని విద్యార్థినికి హామీ ఇచ్చినప్పటికీ, అది జరగలేదని తెలుస్తోంది. అధ్యాపకుడిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మనస్తాపం చెందిన బాధిత విద్యార్థిని, ఇతర విద్యార్థులతో కలిసి కళాశాల గేటు వెలుపల నిరసనకు దిగింది. ఆ సమయంలో విద్యార్థిని ఒక్కసారిగా అక్కడి నుంచి పరుగెత్తుకుంటూ ప్రిన్సిపల్ కార్యాలయం వద్దకు వెళ్లి, తనపై తాను పెట్రోలు పోసుకొని నిప్పంటించుకుంది.

మంటలు అంటుకున్న తర్వాత ఆమె కారిడార్లో పరుగెత్తుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఒక విద్యార్థి ఆమెను కాపాడేందుకు ప్రయత్నించగా, అతని టీషర్టుకు కూడా మంటలు అంటుకున్నాయి.

పల్లె వెలుగు

ఆదివారం 13-07-2025

# ముమ్మాటికీ చుక్కా రమేష్ ది కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యే అని బిఆర్ఎస్ పార్టీ ఆరోపణ





**చుక్కా రమేష్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థికసాయాన్ని అందజేసిన రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి**

**మంత్రి సీతక్క అరాచకాలు బయటపడుతున్నాయనే భయంతోనే చుక్కా రమేష్ పైకి పోలీసులను ఉసిగొల్పారు**

**లంచాల వసూళ్ళతోపాటు పేదలను దోపిడీ చేస్తున్న ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జులై 12 : ములుగు జిల్లా చల్వాయిలో కాంగ్రెస్ సర్కారు వేధింపులకు బలైన చుక్క రమేష్ కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సహాయం అందజేశారు. రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు. శనివారం రోజున చుక్క రమేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. చుక్క రమేష్ ది కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లలో జరుగుతున్న అవకతవకలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు పోలీసులను పంపి వేధించారని అన్నారు. అర్హులకు, నిజమైన పేదలకు ఇల్లు రావాలని మాట్లాడినందుకు కాంగ్రెస్ సర్కారు ఆయనపై కక్షగట్టి ప్రాణాలు తీసుకుందని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ఇప్పిస్తూ వారు ఇష్టారాజ్యంగా లంచాలు దండుకునేలా ప్రోత్సహిస్తున్న జిల్లా మంత్రి సీతక్క వసూళ్ల వ్యవహారం బయటపడుతుందని చుక్క రమేష్ పై సర్కారు కక్ష కట్టిందన్నారు. ఈ క్రమంలోనే అక్రమాలు బయటపెట్టిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పైన సీతక్క మనుషులు కాంగ్రెస్ గుండాలు దాడి చేశారన్నారు. ఇలా ములుగులో జరుగుతున్న దారుణాల బయట పడుతుండడంతో సీతక్క తన అధికార బలాన్ని ఉపయోగించి చుక్కా రమేష్ ప్రాణాలు తీసుకున్నారని ఆరోపించారు. కేవలం ములుగులోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలు పెచ్చు మీరిపోతున్నాయని ఆరోపించారు. పేదల నుంచి అడ్డగోలుగా దండుకుంటున్నారని, లేకపోతే ఇల్లు ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని, పట్టాలు ఇచ్చిన తర్వాత కూడా రద్దు చేయిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు, రూ. 50 వేల నుండి లక్ష రూపాయలు లంచం ఇచ్చే వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలపై, పేద ప్రజలపై రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి సర్కారు పోలీసులను, కాంగ్రెస్ గూండాలను ఉసిగొలుపుతోందని .రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీష్ రెడ్డి,ఫైర్ అయ్యారు, చుక్కా రమేష్ మరణంపై ఎంక్వయిరీ జరిపించాలని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీసుల వేధింపులతో రమేష్ మరణించారు కాబట్టి ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 50 లక్షల రూపాయల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లలో దోపిడీ, అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా మారిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను పీల్చి పిప్పి చేసి వారి జేబులు గుల్ల చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నేరుగా ప్రభుత్వ అధికారులే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని కోరారు. ఇప్పటివరకు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీల పేరుతో ఎవరెవరి దగ్గర ఎంతెంత వసూలు చేశారో ఒక ప్రత్యేక విచారణ బ ృందాన్ని ఏర్పాటు చేసి బయటకు తీయాలని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇందిరమ్మ కమిటీల పేరుతో తెరలేపిన దోపిడీ రాజ్యానికి ముగింపు పలకకపోతే బీఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజల పక్షాన తాము నిలిచి లంచగొండి కాంగ్రెస్ ను కోర్టు మెట్లు ఎక్కించే వరకు ఊరుకోబోమని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ సర్కారు పోలీసులను పంపినంత మాత్రాన పేదలు గానీ, బీఆర్ఎస్ కార్యకర్తలు గానీ అధైర్య పడవద్దని, ఆందోళన గురి కావద్దని, వెంటనే బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ను సంప్రదిస్తే వారు తక్షణ న్యాయ సహాయం అందిస్తారని సూచించారు. పేదల కోసం బీఆర్ఎస్ లీగల్ సెల్ పనిచేస్తుందని అన్నారు. తప్పుడు కేసులు పెట్టిన కాంగ్రెస్ నాయకులు, కేసులు ఫైల్ చేసి వేధింపులకు గురి చేస్తున్న పోలీసులకు న్యాయస్థానాల్లో కచ్చితంగా తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఇప్పటికే అనేక కేసుల్లో సర్కారుకు హైకోర్టు మొట్టి కాయలు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు , ములుగు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్ స్తంభాలు ఎత్తుతుండగా ప్రమాదం: ఒకరికి తీవ్ర గాయాలు

రుద్రవరం ప్రతినిధి జూలై 12 ( పల్లె వెలుగు రుద్రవరం మండలంలోని పెద్ద కంబలూరు మెట్ట సమీపంలో శనివారం జరిగిన ఒక దురద ృష్టకర సంఘటనలో విద్యుత్ స్తంభాలు ఎత్తుతుండగా ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్తుల కథనం ప్రకారం, సిరివెళ్ల మండలం గోవిందపల్లె గ్రామానికి చెందిన రంగన్న అనే వ్యక్తి విద్యుత్ స్తంభాలను ఎత్తే యంత్రం (మిషన్) తగిలి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదం శనివారం చోటుచేసుకుంది. వెంటనే స్పందించిన గ్రామస్థులు, క్షతగాత్రుడిని రుద్రవరం 108 అంబులెన్స్ ద్వారా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రంగన్నకు చికిత్స అందిస్తున్నారు. అతని పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తపస్ జిల్లా అభ్యాస వర్గ సమావేశం నిర్వహణ.



కేసముద్రం, జిల్లా 12( పల్లె వెలుగు కేసముద్రం మండల కేంద్రంలోని విసిబి కన్వెన్షన్ హాల్ లో శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అభ్యాస వర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపిక ృష?ల ఆధ్వర్యంలో నిర్వహించారు. నాలుగు కాలాంకాలుగా విభజింపబడిన ఈ వర్గలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు, కార్యకర్త సంఘ సిద్ధాంతం అంశంపై ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ పింగిలి శ్రీనివాస్, సర్వీస్ రూల్స్ అంశంపై విశ్రాంత ఉపాధ్యాయులు రావుల యాదగిరి, తపస్ చరిత్ర గురించి రాగి సోమనసయ్య చారి ప్రసంగించారు. తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన జి.ఓ.317 బాధితులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. పెండింగ్ బిల్లులకు నిధులు సత్వరమే విడుదల చేసి, వెంటనే పిఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి తెలకపల్లి పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమనరసయ్య చారి, వోమ సంతోష్, నరహరి, తిరువేంకటాచార్యులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జిల్లా వాణిదేవి, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల అధ్యక్షులు కత్తి శ్రీశైలం, సామల రమేష్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభ, ముగింపు సమావేశాలకు అతిథులుగా వోలం గోవర్ధన గిరి, ఓలం వీరభద్రం, బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నక్సల్స్ కు ఛత్తీస్ గఢ్ సర్కార్ వినూత్న ఆఫర్ ప్రకటన





ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జులై 12 : ఛత్తీస్ గఢ్ అడవుల్లో అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టు పార్టీ నక్సలైట్ల కోసం ఛత్తీస్ గఢ్ సర్కార్ సరికొత్త పథకాన్ని ప్రకటించింది. దశాబ్దాల విప్లవోద్యమ చరిత్రలో బహుషా ఏ ప్రభుత్వం కూడా ఈ తరహా పథకాన్ని ప్రకటించిన దాఖలాలు లేకపోవడం విశేషం. జనజీవన స్రవంతిలో కలిసే నక్సలైట్లకు ప్రభుత్వాలు తాయిలాలు ప్రకటించడం కొత్తేమీ కాదు. లొంగిపోయిన నక్సలైట్లకు పునరావాసం కల్పిస్తామని దేశంలోని నక్సల్స్ ప్రభావిత ప్రభుత్వాలు ప్రకటించడం మాత్రమే ఇప్పటి వరకు చూస్తున్నాం. జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ నక్సలైట్లకు వారి తలలపై గల నగదు రివార్డును వారికే ఇవ్వడం, వారిపై నమోదైన కేసుల విషయంలో కాస్త ఉదారంగా వ్యవహరించడం ద్వారా 'మాజీలు' మళ్లీ అడవులవైపు వెళ్లకుండా ప్రభుత్వాలు చూస్తుంటాయి. లొంగిపోయినవారి శాశ్వత పునారవాస చర్యల్లో భాగంగా అవసరమైనవారికి వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయించిన ఉదంతాలు కూడా లేకపోలేదు. లొంగిపోయే నక్సలైట్ల పునరావాస చర్యల్లో భాగంగా తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలు అనుసరిస్తున్న పద్ధతులు కాస్త అటూ, ఇటుగా ఇవే తరహాలో ఉండడం చూశాం. కానీ ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం మాత్రం ఇందుకు భిన్నంగా వినూత్నంగా మావోయిస్టులకోసం సరికొత్త పథకాలను ప్రకటించడం విశేషం. అవేమిటంటే.. లొంగిపోయిన నక్సలైట్లకు ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తుందని, ఉద్యమంలో కొనసాగుతూ స్టెరిలైజేషన్ చేయించుకున్నవారు జనజీవన స్రవంతిలో కలిస్తే వారికి ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులయ్యే అవకాశం కూడా కల్పిస్తామని ఛత్తీస్ గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ వెల్లడించారు. లొంగిపోయిన తర్వాత పునరావాస కేంద్రాల్లో ఉంటున్న యువతీ, యువకులకు అవసరమైతే సామూహిక పెళ్లిళ్లు జరిపిస్తామని ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం ప్రకటించింది. నక్సలిజం చాలా మందిని వారి కుటుంబాలకు దూరం చేయడమేగాక, వాళ్లకు తండ్రి అయ్యే ఆనందం కూడా కోల్పోయేలా చేస్తుందని ఛత్తీస్ గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ అన్నారు. సుక్మా జిల్లా ఎస్పీ ముందు శనివారం లొంగిపోయిన మావోయిస్టులు కాగా సుక్మా జిల్లాలో 23 మంది మావోయిస్టులు శనివారం లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లలో సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ మీనన్ ను కిడ్నాప్ చేసిన ఉదంతంలో కీలకంగా వ్యవహరించిన మావోయిస్ట్ నాయకుడు లోకేష్ కూడా ఉన్నారు. గడచిన 24 గంటల వ్యవధిలోనే ఛత్తీస్ గఢ్ లో 45 మంది మావోయిస్టులు లొంగిపోయారు. నిన్న నారాయణపూర్ లో 22 మంది లొంగిపోగా, నేడు సుక్మా జిల్లాలో రూ. 1.18 కోట్ల రివార్డు గల 23 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్ గఢ్ హోం మంత్రి విజయ్ శర్మ లొంగిపోయే నక్సలైట్ల కోసం ఇళ్లు, పెళ్లిళ్లు, ఐవీఎఫ్ ద్వారా తల్లిదండ్రులయ్యే అవకాశం వంటి వినూత్న, ఆకర్షణీయ పథకాల ప్రకటన చేసినట్లు సమాచారం. బహుషా లొంగిపోయిన నక్సల్ జంటలు ఇచ్చిన సమాచారం ప్రామాణికంగా ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం ఈ తరహా ప్రకటన చేసి ఉంటుందని విప్లవ ఉద్యమాల కార్యకలాపాల పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# మహబూబాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి సహకరించాలి.

**మంత్రులకు వినతి పత్రాలు అందజేసిన ఎంఎల్ఏ మురళీ నాయక్.**





కేసముద్రం, జులై 12( పల్లె వెలుగు :మహబూబాబాద్ నియోజవర్గ అభివ ృద్ధికి సహకరించాలని కోరుతూ శనివారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ లను హైదారాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. గూడూరు మండల కేంద్రంలోని భూపతి పేట, భీముని పాదం లైన్ తండా మీదుగా గూడూరు మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం లేక ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు, తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మంత్రి లక్ష్మణ్ కు వివరించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని ఎంఎల్ఏ తెలిపారు. మహబూబాబాద్ నియోజక వర్గంలో పేదలకు ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందాలని, మారుమూల గ్రామాల్లోని ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని, పేద ప్రజల సౌకర్యార్థం నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల దవాఖానగా అప్ గ్రేడ్ చేయాలని, గూడూరు మండల కేంద్రంలో 30 పడకల దవాఖానను 50 పడకల దవాఖానగా తీర్చిదిద్ది పేదలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా చేస్తామని హామీ ఇచ్చారని ఎంఎల్ఏ తెలిపారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

**రాష్ట్ర ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్. రవీందర్ నాయక్ జిల్లా సందర్శన**

**సీజనల్ వ్యాధులపై జిల్లా ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 12 : జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్. రవీందర్ నాయక్ ములుగు జిల్లాను సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లతో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు మరియు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ ఉద్దేశించి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్. రవీందర్ నాయక్ మాట్లాడుతూ, దోమలను లార్వా స్టేజీలోనే నిర్మూలించాలని ,ఆశా కార్యకర్తలకు ఆంటీ లార్వా నిర్మూలన చర్యల మీద అవగాహనను పెంపొందించాలని, ఇంటింటి సందర్శన ఆశా కార్యకర్తలు చేసేటట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సూపర్వైజర్స్ పర్యవేక్షించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఆరోగ్య విస్తారణ అధికారులు, సూపర్వైజర్స్ వారి వారి విధిని నిర్వర్తిస్తూ ,ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు సపోర్టింగ్ సూపర్విజన్ చేయాలని వివరించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శించిన కావించినప్పుడు, నీటి నిల్వలు లేకుండా, నీటినిలువలపై మూతలు పెట్టుట, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని మొదలగు విషయాలపై ఇంటి యజమానులకు అవగాహనను కల్పించాలని తెలిపారు. మలేరియా– డెంగ్యూ వ్యాధులు నిర్ధారణ అయినప్పుడు, ఆ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఫాగింగ్ను తప్పనిసరి చేయాలని, గ్రామాలలోనీ ఆర్ఎంపీ మరియు పీఎం పీస్ అర్హతకు మించి వైద్యము చేయకుండా ట్రీట్మెంట్ ప్రోటోకాల్ను పాటించాలని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కీటక జనిత వ్యాధుల పై ప్రజలకు అవగాహనను కలిగించాలని, మలేరియా డెంగు వ్యాధుల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. సమీక్ష సమావేశం అనంతరం రాష్ట్ర ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయకులు జిల్లా వైద్యాధిక శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ , డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు ఏ.యం ఓ దుర్గారావు, డిపి ఏమో సాంబయ్య ఆఫీస్ సూపర్డెంట్ విజయ భాస్కర్ సీనియర్ అసిస్టెంట్ గణేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి కోశాధికారి వినోద్, సూపర్వైజర్ సురేష్ బాబు డీఈవో కిరణ్ మరియు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# లక్ష్మీ నరసింహ స్వామి వారిది విశిష్ట రూపం : కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 12 : మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీన ృసింహస్వామి వారిది నిలువెత్తు మానవాక ృతిలో ఉన్న 8 అడుగుల విశిష్ట రూపమని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ లు అన్నారు. శనివారం కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న శబరీష్ దంపతులకు దేవాదాయ ధర్మదాయశాఖ అధికారులు, ఆలయ అర్చకులు పూర?కుంభంతో స్వాగతం పలికి గరాలేయంలోని లక్ష్మీన ృసింహస్వామికి గొత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి విశిష్టత, ఆలయ పూరాణం గురించి వివరించారు. అనంతరం శేష వస్త్రాలతో సన్మానించిన అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తిరునగరి వెంకట రంగ సూరి, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు యరంగారి సురేష్, అర్చకులు పవన్కుమారాచార్యులు, రాజీవ్ నాగశర్మ, సిబ్బంది శేషు, అజయ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com